VISALAANDHRA Phone No. 75301 ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర చందా వివరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| నెలకు | రు. 1-50 | రు. 8-10 |
| 3 నెలలకు | 22-50 | 24-30 |
| 6 నెలలకు | 44-00 | 47-60 |
| సంవత్సరమునకు | 88-00 | 95-20 |

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

# విశాలాంధ్ర

సంపుటి 25 సంచిక 333 | విజయవాడ 22—3—76 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

రెండవ అఖిలభారత పారిశ్రామిక,వ్యవసాయ
ఎగ్జిబిషన్
బందరు రోడ్డు గ్రౌండ్సు
బందరు రోడ్డు, విజయవాడ
22-3-1976 నుండి 31-3-1976 వరకు
నేటి కార్యక్రమం:
"ప్రమీలార్జునీయం"
(సినిమా ప్రదర్శన)
ఎగ్జిబిషన్
ఇంకా 3 రోజులు మాత్రమే.

## భారతఉత్తరకొరియా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 20

భారత - ఉత్తర కొరియాలు నేడిక్కడి సంతకాలు చేసిన ఒప్పందం ప్రకారం ఉత్తర కొరియా భారతదేశానికి సీసం, జింక్ షీట్ ప్లేట్లు సరఫరా చేస్తుంది. ఈఒప్పందం ప్రకారం రెండుదేశాల మధ్య వాణిజ్యం గత సంవత్సరంకంటే రెట్టింపు అవుతుంది.

ఒప్పందంపై భారతదేశం తరపున విదేశీ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. అలెగ్జాండర్, ఉత్తర కొరియా తరపున విదేశాంగశాఖ ఉపమంత్రి వీటిపేక్ లు సంతకాలు చేశారు.

భారతదేశంజౌళివస్త్రాలు, జూట్ సంచులు ముడిమాంగనీస్, మైకా, మైకా ఉత్పత్తులు పేరింగులు, రసాయనాలు తదితరాలను సరఫరా చేస్తుంది.

## ఫ్రాన్స్‌తో పాక్ భద్రతా ఒప్పందం

న్యూఢిల్లీ మార్చి 20

పాకిస్తాన్ ఫ్రాన్స్‌తో భద్రతాఒప్పందం చేసుకున్నట్టు బి. బి. సి. నేటి రాత్రి తెలియచేసింది. అయితే ఒప్పందం వివరాలను తెలియ చేయలేదు.

## బ్రిటన్ జోక్యానికి రొడీషియా ప్రధాని విజ్ఞప్తి

సాలిస్‌బరీ, మార్చి 20

రొడీషియా సంక్షోభంలో జోక్యం చేసుకోవలసిందిగ ప్రధాని ఇయాన్ స్మిత్ బ్రిటన్‌కు విజ్ఞప్తి చేస్తూ, రొడీషియా ప్రయోజనాలకు ముందిదనే విశ్వాసం తనకు కలిగితే, బ్రిటన్ నుండి తెగతెంపులు చేసుకుంటూ తాను ఏకపక్షంగా జారీ చేసిన స్వాతంత్ర్య ప్రకటనను రద్దు చేసుకుంటానని తెలిపాడు.

### రాజ్యాంగ పరమైన పరిష్కారానికి కృషి

రొడీషియా జాతీయ నాయకుడు జోషుకా నికోమోతో జరుపుతున్న చర్చలు విన్న వివరమేమన్నదీకి, రొడీషియాలో రాజ్యాంగ పరమైన పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఇయాన్ స్మిత్ తెలిపాడు.

రొడీషియా సమస్యలో బ్రిటన్ తిరిగి జోక్యం చేసుకోవాలని కోరుతూ, యిప్పుడు యీ సమస్యతో సంబంధం లేకుండా వ్యవహరించడం బ్రిటన్‌కు సాధ్యంకాదని యిక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో ఆయన ప్రకటించాడు.

## ఈ నెల 26న అఖిల భారత సంపాదకుల సభ

పాట్నా, మార్చి 2

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా ఈ నెల 26 న అఖిల భారత వార్తా పత్రికల సంపాదకుల సభను ప్రారంభిస్తారు రేడియో, సమాచార మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రధాన అతిథిగా వ్యవహరిస్తారు.

మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి దేశం నలుమూలల నుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరవుతారు.

# వైద్య,ఆరోగ్యసర్వీసులసిబ్బంది సమస్యలపై ఎ.పి.టి.యు.సి; ఐఎన్‌టియుసి ఐక్యకృషి

## ప్రప్రథమ సంయుక్త రాష్ట్ర సదస్సులో నాయకుల ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు మార్చి 21

వైద్య, ఆరోగ్యరంగంలో రెండుప్రధాన ట్రేడ్ యూనియన్ శక్తులు ఎ.ఐ.టి.యు.సి మరియు ఐ.ఎన్.టి.యు.సి కలిసి కార్మికుల హక్కులు, విజయాల రక్షణకై ఒకే వేదికపైకి రావడం వైద్య ఆరోగ్య వుద్యోగుల ట్రేడ్ యూనియన్ చరిత్రలో చారిత్రాత్మకమైనదని ఇటీవలఇక్కడజరిగిన వైద్య, ఆరోగ్య వుద్యోగుల రాష్ట్ర సదస్సు ప్రకటించింది.

వైద్య, ఆరోగ్య శాఖలలో పనిచేస్తున్న కార్మికుల రాష్ట్రస్థాయి సదస్సు ఎ. ఐ. టి. యు.సి., ఐ.ఎన్. టి.యు.సి అనుబంధ అధ్వర్యాన ఇక్కడి విద్యానా హాలులో జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ సదస్సును ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ హెల్త్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్, ఎ.పి. మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. జీవరత్నం అతో కూడిన అధ్యక్షవర్గం సదస్సు కార్యక్రమాలను నిర్వహించింది.

సిటి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, ఎ.పి.టి.యు.సి. కార్యదర్శి, కాసన మండలి సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర, కవిన వేతనాల సలహా మండలి అధ్యక్షుడు శ్రీ కేశవరావు రాష్ట్ర ఎస్. టి. ఉ. ల సంఘం అధ్యక్షులు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు ప్రభృతులు సదస్సులో ప్రసంగిస్తూ ట్రేడ్ యూనియన్ హక్కులను రక్షించుకోవడంలో, మెడికల్ ఉద్యోగుల సమస్యలపట్ల తమ పూర్తి సంఘీభావాన్ని వ్యక్తపరచారు.

ఎం.పి. మెడికల్ ఎంప్లాయీస్‌యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్ సదస్సులో ప్రసంగించారు. శ్రీ మహమ్మదీ ఉమ్మర్ అలీ వందన సమర్పణ చేశారు.

సదస్సు ఆమోదించిన ప్రకటనలోని అంశాలు సంక్షిప్తంగా వుంది.

వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు తమ ట్రేడ్ యూనియన్లకు గుర్తింపు పునరుద్ధరించినా సంఘాన్ని మరింత బలోపేతంగా రూపొందించుకుంటూ విరుద్ధశక్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది.

రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య ఉద్యోగుల సాంకేతిక నిపుణత, బాధ్యతలను దృష్టిలో వుంచుకుంటే వారి వేతన స్కేళ్ళు ఎక్కడా న్యాయం కలుగలేదు.

డిప్యూటీ సివిల్ సర్జన్ గ్రేడ్ సృష్టించడం, విద్యా సంస్థలలో సూపరింటెండెంట్లకు ప్రత్యేకమైన గ్రేడు, పోలీసు బిల్ ఇన్ స్పెక్టర్లకు బిస్కిట్ అలవెన్సులు మంజూరు జేయడం వంటి చర్యలలో వివక్షతగల ప్రమోషన్ విధానాలు ఆటలు చిగురిస్తున్నాయి. ఇవి విధానాలు వారా. మెడికల్, ఈ శాఖల ఆరోగ్య వుద్యోగులకు కూడ విస్తరించ బడుతాయని ఈ సదస్సు ఆశిస్తోంది.

వైద్య ఆరోగ్య శాఖ వుద్యోగులు ఇతర ఉద్యోగుల కంటే జాతి ఆరోగ్య విషయాలలో అప్రమత్తంగా వుంటారు. వీరు యితరవుద్యోగులకంటే జాగ్రత్తగా వుండడం సంభవిస్తుంది.

అత్యవసర పరిస్థితి ప్రకటించడం 20 అంశాల ఆర్థిక కార్యక్రమంవల్ల సమాజంలోని బలహీన వర్గాల ప్రజలకు భవిష్యత్ గురించిన నూతన ఆశలు రేకెత్తించే అవకాశం, దేశ సమైక్యత, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాయి.

కార్మికులు పనిచేసేచోట, వివక్షించే పోట అవ్రమత్తును, అవకాశాలను దృష్టిలో నుంచుకుంటూ ఈ కార్యక్రమాలు అమలుకు తోడ్పడితామని ఈ వేదిక నుండి ప్రకటిస్తున్నాము.

ప్రధానమైన ట్రేడ్ యూనియన్ హక్కులను రక్షించుకోనడానికి సాంఘిక, ఆర్థిక, విజయాలను సాధించుకుంటూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో గణనీయమైనస్థాయి వహించడానికి వైద్య, ఆరోగ్య శాఖలోని వుద్యోగులు మరింత సంఘటితం కావాల్సిందిగా ఈ సదస్సు పిలుపునిస్తోంది.

కేంద్రం రాష్ట్రం యిచ్చిన హామీలను ప్రకటనలను చిత్తశుద్ధితో అమలు జరపవలసిందిగా, వుద్యోగులకు ఆ కార్యక్రమాల అమలులో పూర్తి సహకారం కల్గించేలా ప్రయత్నించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

మన సమాజంలోని ప్రయోజనాత్మకమైన ఈ వైద్య ఆరోగ్యరంగసర్వీసులలోవున్న వ్యక్తుల హక్కులు బాధ్యతలను కాపాడడం న్యాయంగా అమలుపరచడంలో, నిర్మాణాత్మక పాత్ర వహించవలసిందిగా కార్యకర్తలకు, కార్యనిర్వాహకులకు, కార్యకర్తలకు, పార్లమెంటు సభ్యులకు అన్నిరంగాలలోని ట్రేడ్ యూనియన్ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## పారిశ్రామికాభివృద్ధికి అనువైన వాతావరణం

—రాష్ట్రపతి

న్యూఢిల్లీ, మార్చి 21

దేశంలో ఏర్పడిన కొత్త ఎన్నికల పారిశ్రామికాభివృద్ధికి ప్రజా సంక్షేమానికి సహాయపడుతుందనడంలో ఏ మాత్రము సందేహం లేదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మదీ ఇక్కడి అన్నారు.

అధిక శక్తిలో ఉత్పత్తి చేసే ఆటోమాటిక్ బాట్లింగ్ మెషిన్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ అయన పైవిధంగా అన్నారు.

దేశంలో పారిశ్రామికాభివృద్ధికి, అవసరమైన ప్రాతిపదిక ఏర్పడిందని, శ్రీ అహమ్మదీ అన్నారు. అలాగే ఈ ప్రాతిపదికన సమర్థికోవాలంటే క్రమశిక్షణతో, సమర్థతతో ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం కూడా ఎంతో వుందన్నారు.

మన వనరులను పూర్తిగా వినియోగించుకొని ప్రత్యేకంగా ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మన సొంత అవసరాలకు సరిపోయేటట్టు ముఖ్యంగా ప్రజా సంక్షేమానికి సంబంధించిన ఎజండాను రూపొందించాలని అయన శాస్త్రజ్ఞులను కోరారు.

పరిగణిస్తున్న పట్టణాలతో పాటు పొరుగు రాష్ట్రాల అవసరాలను తీర్చేందుకు ఈ ఫ్యాక్టరీ ఎంతో ఉపకరిస్తుందనే ఆశాభావాన్ని శ్రీ అహమ్మదీ వ్యక్త పరిచారు.

తొలుత ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చంద్రశేఖర్ సింగ్ రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

## తిరుపతి దేవస్థానం నిధుల సద్వినియోగం

—శ్రీ సంజయ్‌గాంధి హర్షం

తిరుపతి, మార్చి 21

తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు విద్యా సౌకర్యాలకు ఇతర ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడంవల్ల యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సంజయ్ గాంధీ నేడు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఒక రోజు పర్యటనకు ఇక్కడకు వచ్చిన సంజయ్‌గాంధీకి తిరుమలవద్ద టి.టి.డి చైర్మన్ శ్రీ అన్నారావు స్వాగతం పలికారు దేవాయంలో అయన గంటపాటు గడిపి పూర్ణకుంభంను స్వీకరించారు.

తొలుత అయన రేణిగుంట రైల్వే స్టేషన్‌కు వచ్చినపుడు అయనకు వేలాది మంది ప్రజలు స్వాగతం పలికారు. శ్రీ సంజయ్‌గాంధి వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కేంద్ర పారిశ్రామిక వ్యవహారాల మంత్రి శ్రీ రమ రామస్వామి వున్నారు.

రేణిగుంట నుండి తిరుపతి వరకు 21 కిలోమీటర్ల పొడవున పలాది మంది ప్రజలు ఇందిరాగాంధి-సంజయ్ గాంధి జిందాబాద్-జిందాబాద్ అని వినదిస్తూ స్వాగతం పలికారు.

తిరుపతిలో చెబుతూనే కార్యక్రమానికి అయన ప్రారంభోత్సవం చేశారు

యూనివర్సిటీ మహిళా హాస్టల్‌కు కూడా అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ సంజయ్‌గాంధి దేశ సంస్కృతిని, వారసత్వాన్ని పరిరక్షించవలసిందిగానూ, దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించవలసిందిగానూ విద్యార్థులను కోరారు.

## అంగోలా నుంచి విరమణకు దక్షిణ ఆఫ్రికా సరతులు

బ్రాన, మార్చి 21

కాలేకి—రొడీషియాకు విద్యుత్ ప్రాజెక్టు భద్రతకు హామీ యిచ్చే ఎక్కడ్ అంగోలా నుండి దక్షిణాఫ్రికా తన సైన్యాన్ని మార్చి 27వ తేదీ నుండి ఉపసంహరించుకుంటానని ప్రకటించింది.

బ్రాన లో దక్షిణాఫ్రికా దౌత్యోద్యోగుల ద్వారా దక్షిణాఫ్రికా ప్రధాని జాన్ వోర్స్టర్ విన్న పై ప్రకటన చేయించారు.

దక్షిణాఫ్రికా రాయబారి రోయెలాఫ్ బోథా పై విధ్వంసాన్ని వెంటనే బ్రాన ప్రధానకార్యదర్శి కాల్టీమ్‌కు తెలియజేశారు. కాల్టీమ్ వెంటనే దానిపై వ్యాఖ్య చెయ్యడానికి నిరాకరించాడు. దక్షిణాఫ్రికా లేఖ పూర్తి పాఠాన్ని అయన భద్రతా సంఘ అధ్యక్షుడు బెనిన్ (దహోమే) రాయబారి యసీ ఇచ్చిన బోయాకు ఎంపంచాడు.

అంగోలాలో దక్షిణాఫ్రికా సైనిక జోక్యంపైన వచ్చే గురువారం రాత్రి 7.30. 8.30 లకు భద్రతా సంఘ సమావేశం జరగవలసి వుంది.

దక్షిణ అంగోలాలో క్యునేవి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టు రక్షణకు కటాంగా ప్రాంతానికి దక్షిణాఫ్రికా తన సైన్యాలను సంపేటట్లు ఓరిస్టర్ తన అధికార ప్రకటనలో తెలియజేశారు.

## ధాన్య నిల్వలకై సౌకర్యాలేర్పాటుకు రాష్ట్రాల యత్నాలు

న్యూఢిల్లీ, మార్చి 21

రాబీసంబంధ పరిస్థితి మెరుగ్గా వుండటంతో మార్కెట్‌లకి ధాన్యం పెద్ద ఎత్తున వచ్చే అవకాశమున్నందున వచ్చే కొంది మాసాలలో పెద్దఎత్తున ఆహారధాన్యాలు నిల్వచేసే సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుంటున్నాయి.

ఆహార ధాన్యాలను నిలవచేసే సమస్య కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రులతో జరిపిన చర్చలలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఈ సమస్య పరిష్కరించాలని కేంద్రాలు, రాష్ట్రాలు భావిస్తున్నాయి. అయితే, ధాన్యసేకరణను విరివిగా కొనుగోలుచేయాలనీ, రైతులకు గిట్టుబాటు ధరి లభ్యమయ్యేట్లు చూడాలనీ కొన్ని రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని అనేక రాష్ట్రాలు అభిప్రాయపడ్డాయి.

ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వము ఆహార ధాన్యాలను నిల్వ చేసే దుకాణాలకు సంస్థాగతపరిశీలన భవనాలను స్వాధీనపరచుకొని పనిచేయాలని ఆలోచిస్తున్నది.

పారిశ్రామిక షాటికలు ఉపయోగించుకోవడానికి షెడ్‌లను వినియోగించుకోవాలని ఒరిస్సా ప్రభుత్వం భావిస్తున్నది. వ్యక్తుల నుండి సంస్థల నుండి అదనపు గోదాం స్థలాలను సేకరించవలసిందిగా మహారాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరింది.

ఇలా వుండగా ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో వుండగలదని రాష్ట్రాల రాజధానుల నుండి అందిన సమాచారం తెలుపుతున్నది

గోదుమలు బియ్యం, జొన్నల ధరలు పడిపోయాయి. బియ్యం, ఎప్పుడు ధాన్యాల ధరలు బాగా పడిపోయాయి.

ప్రభుత్వం విస్తృతంచేసిన సేకరణకంటే తక్కువగా ధరలు పడిపోవటాన్ని అనుమతించమని వ్యవసాయ మంత్రి ప్రకటించారు

ఖరీఫ్ సీజన్‌లో 60 లక్షల టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించినట్లు సమాచారం అందింది. ఈ సేకరణ ఇంకా కొనసాగుతున్నది

## పానిపట్ ఎరువుల ఫ్యాక్టరికి ఆక్సిజన్, నైట్రోజన్ ప్రాజెక్టులు

న్యూఢిల్లి, మార్చి 21

పానిపట్ ఎరువుల ఫ్యాక్టరీలో రోజుకు 400 టన్నుల ఆక్సిజన్, 900 టన్నుల నైట్రోజన్ వాయువులను సరఫరాచేసే ప్యాక్టరీలను నెలకొల్పటానికి సంబంధించి నిపుణుల పట్టణంలోని బారత్ హెవీప్లేట్స్ అండ్ వెస్సెల్స్ ఒక ఒప్పందంపై సంతకాలు చేసింది.

ఈప్యాక్టరీలనిలువ రు 8 కోట్లు వుంటుందని నెడిక్కడ ఒక ప్రకటనలో తెలియచేయబడింది

ఈ ఫ్యాక్టరీల స్థాపనకు సంబంధించిన పూర్తి బాధ్యతను బారత్ హెవీప్లేట్స్‌అండ్ వెస్సెల్స్ లిమిటెడ్ (బి హెచ్ పి వి) కి చెందుతుంది.

రోజూకా ఉక్కు ఫ్యాక్టరీకి రోజుకు 500 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తిచేసే రెండు ప్రాజెక్టులను, భారత ఎరువుల కార్పొరేషన్‌కు రోజుకు 400 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తిచేసే ప్రాజెక్టును ఎస్తూరం బి. హెచ్ పి.వి. నెలకొల్పుతున్నది.

## కన్నడ నాటకోత్సవాలు

న్యూఢిల్లీ, మార్చి 21

కన్నడనాటక ఉత్సవాలకు విన్నయాక్కడ ఉపరాష్ట్రపతి శ్రీ వి. డి. జెట్టి ప్రారంభోత్సవం చేశారు.

## దక్షిణ మధ్య రైల్వేలో రికార్డు స్థాయి లోడింగ్

హైదరాబాద్, మార్చి 21

దక్షిణ మధ్య రైల్వేలో గత ఫిబ్రవరి మాసంలో రోజుకు సగటున 18.6 వ్యాగన్లను లోడు చేసి రికార్డును సాధించినట్లు జనరల్ మేనేజర్ శ్రీ టి. ఎస్. రాజన్ విన్నక్కడ తెలియజేశారు.

1975 డిసెంబర్‌లో 1335 వ్యాగన్ల లోడు చేసి రికార్డు సాధించింది

మీటర్ గేజ్ మీద సగటున రోజుకు 1230 వ్యాగన్ లోడు చేసింది ఇది ఇటీవల కాలంలో చాలా ఎక్కువని అన్నారు.

ఫిబ్రవరి మాసంలో బ్రాడ్‌గేజ్ మీద సుమారు 60.9 వ్యాగన్ లోడును, మీటర్ గేజ్‌మీద 2747 వ్యాగన్లలోడు చేసింది అని శ్రీ రాజన్ తెలిపారు

టిక్కెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నవారి పై సరకులను బుక్కు చేయనివారిపై ప్రత్యేక విహారపేటి పట్టుకొన్నందువల్లనే 38 వేలు రైల్వేకి ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు

ఈ సందర్భంగా 51 మంది వ్యక్తులను నిర్బంధించినట్లు శ్రీ రాజన్ తెలిపారు.

## 94 క్వింటాళ్ళ చక్కెర పట్టివేత

రాయచోటి, మార్చి 20

ఈ నెల 10 వ తేదీ రాత్రి 94 క్వింటాళ్ళ చక్కెర దొంగ రవాణా చేయబడుతుండగా రాయచోటి పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణారెడ్డి పట్టి వేశారు

## సహజ సిద్ధంకాని ఆస్తిహక్కు

### చట్టంద్వారా సృష్టించబడినదేనని న్యాయమూర్తి శ్రీ భగవతి స్పష్టీకరణ

తిరువనంతపురం, మార్చి 20

రిపబ్లికవిజం లౌకిక విధానం, జాతీయ సమైక్యత, కేటాయింపబడిన రంగంలో న్యాయవిధానం క్రమ అధికృత వంటి రాజ్యాంగపరమైన కొన్ని ప్రాథమిక సూత్రాల నుండి మనం వక్కదారి పట్టరాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. యన్. భగవతి నేడు చెప్పారు.

దేశ స్వాతంత్ర్యం కోసం తమ సర్వస్వాన్నివొడ్డి, అనేక త్యాగాలుచేసిన దేశభక్తి ప్రజల తరానికి చెందిన పవిత్ర గ్రంథమే రాజ్యాంగమని రెండు రోజుల పాటు జరిగిన అఖిల ఒరిస్సా న్యాయవాదుల సభలో ఇచ్చిన భగవతి కీలక ప్రసంగం యిస్తూ చెప్పారు అ దుచేత మనం రాజ్యాంగపరమైన ప్రవేశపెట్టే విషయమైన మనం తీవ్రంగా పరిశీలన జరపాలేప్పు. తెలికగా వ్యవహరించరాదని తెలిపాడు.

ఆస్తిహక్కు పరిమితహక్కు మాత్రమే అయినా, అది చట్టద్వారా సృష్టించబడిందనీ, అది సహజసిద్ధమైన హక్కుకాదనీ అయన తెలియజేశారు

చట్టబద్ధమైన న్యాయంఅనే అభిప్రాయానికి మాత్రమే న్యాయం పరిమితంకాదనీ, కాని మన రాజ్యాంగం దానిని సామాజిక ఆర్థిక న్యాయంగా స్పష్టంచేసిందనీ రాజ్యాంగం నాల్గవభాగంలో పొందుపరుచబడిన ప్రభుత్వవిధాన ఆదేశసూత్రాలలో సు రాజ్యాంగ పీఠికలోను అదేవిధంగా పేర్కొనబడినట్లు అయన తెలియజేశారు

ఆ చట్టం సాంఘిక పరమైనదే తప్ప పరమేమీ కాదు. అందుచేత నామాత్రిక ఆర్థిక సంస్కరణలను చట్టాల క్రమంలో తీసుకురావలసిన అవసరత కలదని చెప్పారు

అందుచేత చట్టాలను న్యాయానికి విరుద్ధమైనవిగా కాపన చట్టాలు న్యాయ భావ్యకాదులు పేర్కొనవారాదని చెప్పారు.

న్యాయపిన్నమూర్తికి సంబంధించిన వ్యాఖ్యానాలలో న్యాయానికి ఇంత ఉన్నత ప్రాధాన్యతను ప్రజలకు సహాయం చెయ్యాలనే రాజ్యాంగక ఆర్థిక న్యాయం సమకూర్చాలన అంశాన్ని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకోవాలని వారు ఎంతోకాలం సమాజం నుండి, సామాజిక విలువలనుండి వేరుగా, ప్రత్యేక భవనాలలో కూర్చోడం పాధ్యం కాదు చెప్పారు.

భారతదేశం మన సామాజిక, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా న్యాయశాస్త్రాన్ని రూపొందించుకుంటా, బ్రిటిష్ న్యాయశాస్త్ర పద్ధతులను అనుసరించడంపరికాదనీ క్రియాశీలమైన భారతీయ న్యాయశాస్త్రాన్ని రూపొందించడానికి చైతన్యంతో క్రియాశీలమైన పునరుజ్జీవనోద్యమాన్ని ప్రారంభించవలసిన ఆవశ్యకత కలదని తెలిపాడు

### ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి ప్రసంగం

న్యాయపరమైన కార్యక్రమాల్లో ఎక్కువ డబ్బు ఇచ్చు, ఎక్కువ కాలం వ్యవహరించడం అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు న్యాయవాదులసభకు విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సభకు అమె ప్రారంభోత్సవం చేశారు.

న్యాయ కార్యకలాపాలకు సంబంధించి విస్తృత స్థాయిలో మార్పులు ప్రవేశపెట్టకుండా, న్యాయవిధేయులు న్యాయవాదుల విధుపమైన పై ఖర్చులను అవలంబిస్తే ప్రజలకు గణనీయంగా మేలు చేకూరగలదని చెప్పారు. న్యాయాన్ని చౌకగా అందచేసే పద్ధతులను రూపొందించకపోతే, మనం న్యాయాన్ని ఒకవిధంగా అమ్మినట్టే కాగలదనీ సక్కువపెట్టుకుపోవే వారికి అన్యాయాన్ని అమ్మడం మరింత ఘోరం అవుతుందని చెప్పారు

ఒరిస్సా అడ్వొకేట్ జనరల్ శ్రీ గంగాధర్ రాత్ సభకు అధ్యక్షత వహించారు

## జాతీయ పరిశ్రమలకు రాజకీయ రాయితీలు

న్యూఢిల్లీ, మార్చి 21

బాతాదాకు పూర్తి సంతృప్తి కలిగేదిగా నిర్వహించి అదనపు స్వావలంబన సాధించాలి అని రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు

## ఈ నెలఆఖరులోగా గోదుమ సేకరణ ధర నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 20

ఈ నెలాఖరులోగా కేంద్ర ప్రభుత్వం గోదుమల సేకరణ ధరపై నిర్ణయం తీసుకోవచ్చునని తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాలలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ జరిపిన చర్చల ప్రాతిపదికపై ధరలు, సేకరణ లక్ష్యాల నిర్ణయం జరుగుతుంది.

శ్రీ జగజీవన్‌రామ్ శనివారం నేడు ముగిశాయి

మూడవ రోజున నేడు బీహార్, మహారాష్ట్ర, జమ్మూ - కాశ్మీర్, గుజరాత్ రాష్ట్రాల మంత్రులతో శ్రీ జగజీవన్‌రామ్ చర్చలు జరిపారు.

సేకరణ ధరను పెంచాలని. సేకరణ లక్ష్యాలను నిర్ణయించడంలో బీహార్ సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలని బీహార్ ఆహారశాఖ మంత్రి శ్రీ రామ్‌సేవక్ యాదవ్ విజ్ఞప్తి చేశారనీ వ్యవసాయ శాఖ ప్రతినిధి చర్చల అనంతరం విలేకరులకు తెలియచేశారు.

గోదుమ సేకరణ ధరను పెంచాలని మహారాష్ట్ర ఆహారశాఖ మంత్రి, వ్యవసాయశాఖ మంత్రులుకూడా కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు

వ్యవసాయ ధరల కమిషన్ నిర్ణయించిన ధర రైతులకు గిట్టుబాటుగా వుందనీ అందుచేత సేకరణ ధరను పెంచరాదని జమ్మూ కాశ్మీర్ ఆహార పౌర సరఫరాల మంత్రి విజ్ఞప్తి చేశారు.

బీహార్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలకు అవసరమైనన్ని ఆహార ధాన్యాలను సరఫరా చేయగలమని శ్రీ జగజీవన్‌రామ్ హామీ యిచ్చారు.

## ఈజిప్టు మంత్రి వర్గం పునర్ వ్యవస్థీకరణ

కైరో, మార్చి 21

ఈజిప్టు ప్రధాని మహ్మద్ సరీమ్ విన్నతమ మంత్రి మండలిని పునర్ వ్యవస్థీకరించారు.

ప్రణాళిక, సమాచార పోర్టు పోలియోలను కొత్తవారిని నియమించారు.

మంత్రి మండలిలో మొత్తం 31 మంది సభ్యులున్నారు

## తమిళనాడులో పాఠ్యగ్రంథాల పరిశీలన కమిటీ

మద్రాసు, మార్చి 21

తమిళనాడులో గత 3 సంవత్సరాలుగా అమలులోవున్న పాఠ్యగ్రంథాలను ఎరిశీలించేందుకు ప్రత్యేకం సలహాసంఘం సభ్యులతో ఒక కమిటీని నియమించింది

కమిటీకి శ్రీ అలాల సుందరం చెట్టియార్, శ్రీ టి. వి. భారతి ఎం యస్ బాలకృష్ణ జోషి, యూకోట్ వున్నారు

రాజకీయ పార్టీలకు సంబంధించిన విషయాలను తొలగించి పాఠ్యగ్రంథాలను ఎరిశీలన చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ఇటీవల ఒక ప్రకటన జారీ చేశారు.

## కాంబోడియా ఎన్నికల్లో సిహనౌక్ ప్రభృతుల అఖండ విజయం

బాంకాక్, మార్చి 20

కాంబోడియాపై 18 సంవత్సరాల ఏప్రిల్ 17 వ తేదీన ఖ్మెర్‌రూజ్ అధివత్యం సంతరించిన తర్వాత, జరిగిన తొలి ఎన్నికలలో కాంబోడియా అధివతి సర్వోపమసిహనౌక్ నేడు నూటికి నూరు శాతం వోట్లు తెచ్చుకొని అఖండ విజయం సాధించినట్లు రేడియో ఫ్నామ్‌పెన్ రేడియో నేడు ప్రకటించింది

నూతన జాతీయ ప్రజా పార్లమెంటు 250 స్థానాలలో సిహనౌక్ ఒక స్థానం గెలుచుకున్నారు. పార్లమెంటు 250 స్థానాలకు 410 మంది అభ్యర్థులు పోటీచేసినట్లు అ రేడియో తెలిపింది.

ప్రధాన మంత్రి పెన్‌నౌత్, మరో ఉప ప్రధాని ఖ్మేర్‌రూజ్ నాయకులు. జాతీయ రక్షణ ఇన్‌ఛార్జి అయిన ఉప ప్రధాని జియాంపన్, విదేశాంగ వ్యవహారాల బాధ్యుడు సెంగ్‌సరికి పోటింగులో నూటికి నూరు వోట్లు అభించాయి

నూతన పార్లమెంటు నూతన దేశాధినేతని, నూతన ప్రధాన మంత్రిని ప్రకటిస్తాన్ని, 50 మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని ఎన్నుకుంటుంది వారే దేశానికి విజయమైన నాయకులుగా వుంటారని రేడియో ప్రకటించింది.

పోలీసు రికార్డులేకుండా, 18 సంవత్సరాల దాటిన కాంబోడియా ప్రజలందరకు ఓటు హక్కు కల్పించడమైంది. పార్లమెంటు సభ్యులు అధికారంలో వుంటుంది 1.78 జనవరి 5వ తేదీ నుండి అమలులోకి వచ్చిన నూతన రాజ్యాంగం ప్రకారం అత్యంత ఉన్నత అధికార సంస్థ అయిన జాతీయ పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించడమైనది

పార్లమెంటు మొదటి అధ్యక్షుని తర్వాత ఉపాధ్యక్షుని, అనంతరం కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకుంటుంది

జాతీయ విముక్తి పోరాటంలో పాల్గొని, 25 సంవత్సరాల వయస్సు వచ్చినవారు ఎన్నికలలో పోటీ చేయవచ్చును

నూతన రాజ్యాంగం ప్రకారం కంబోడియా అధికారపూర్వకంగా "ప్రజాస్వామ్య కంపూచియా" అని పిలవబడుతుంది.

## అవసరాల ప్రాతిపదికపై పరపతి సౌకర్యాలు : బ్యాంకులకు రిజర్వ్‌బ్యాంకు ఆదేశా

# అభివృద్ధినిరోధకశక్తుల కొత్త ఎత్తుగడలకు ప్రజాతంత్రవాదుల సమైక్య ప్రతిపుటన

## ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సమావేశంలో శ్రీ రాజశేఖరరెడ్డి పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 20

దేశంలోని అభివృద్ధి నిరోధకశక్తులు కొత్త ఎత్తుగడలతో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, అదే సమయంలో సామ్రాజ్యవాదం అభివృద్ధినిరోధకశక్తులకు వ్యతిరేకంగా ప్రతిటిన ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతను మరింత ముందుకు తీసుకు పోవడానికి తక్కువ అవకాశాలే లేకుండాయని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ పీలం రాజశేఖర రెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

సాయంత్రం ప్రారంభమయిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై సుదీర్ఘమైన నివేదికనిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

3 రోజులపాటు జరిగే ఈ సమావేశానికి శ్రీయుతులు వి హెచ్. రాజేశ్వరరావు, గురుమూర్తి, వెంగళనాయుడు అధ్యక్షవర్గంగా ఎన్నికయ్యారు.

అంతకుముందు ప్రదేశ్ సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎన్. గిరిప్రసాద్ ప్రదేశ్ పెట్టిన పంతాన తీర్మానాను సమావేశం ఆమోదించింది. ఇటీవల గుంటెపోటుతో మరణించిన కామ్రేడ్స్ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, కె. లక్ష్మణాచారి, బూర్వామ్య గూండాలచే హత్యగావింపబడిన వ్యవసాయ కార్మికుడు సాయిలు, కాజా నారాయణ, పాల్ రాబ్సన్ లకు సమావేశం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.

దేశంలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ సంయుక్త ఉద్యమాల ఫలితంగా సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువ ఏర్పడిందని దాన్ని వెనక్కు కొట్టేందుకు ప్రయత్నాలు జరిగి నప్పటికీ అవి ఎలింతలేదని శ్రీ రాజశేఖర్ అన్నారు.

ప్రస్తుతం ఏర్పడిపున్న అనుకూల పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు పామకుని గ్రామ స్థాయినుండి దుర్గాగా కదిలి ప్రజా సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని వ్యతిరేకమయిన అంశాల కార్యక్రమం అమలుకు అందర్నీ కలుపుకు రావాలన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిని వివరిస్తూ సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం తీవ్ర సంక్షోభంలో కొట్టు మిట్టాడుతు డగా, సోషలిస్టు దేశాలు బలాన్ని పుంజుకొంటూ, అన్ని రంగాలలోను పురోగతి సాధిస్తున్నాయని తెలిపారు.

తృతీయ ప్రపంచదేశాలు అలీనవిధానంలో సామ్రాజ్యవాద వ్యతిరేకతను మరింత స్పష్టంగా అవలంబిస్తున్నాయని తెలిపారు

ఈ దశలో, దేశ అభివృద్ధికి సోషలిస్టు దేశాలతో సహకారం ప్రాధాన్యతను వివరిస్తూ విస్తృత స్థాయిలో సదస్సులు, సభలు ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరాలను నొక్కి చెప్పారు.

## రాష్ట్రమంత్రుల పారిశ్రామికుల సమాఖ్య సమావేశం

హైదరాబాదు, మార్చి 18

ఈ నెల 14 వ తేదీన హైదరాబాదులో రాష్ట్ర మంత్రుల పారిశ్రామికుల సమాఖ్య పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది. సమాఖ్య అధ్యక్షులు శ్రీ మల్లాడి స్వామి అధ్యక్షత వహించారు.

"మత్స్య జయంతి" సందర్భంగా రాష్ట్ర మత్స్య పారిశ్రామికుల సమాఖ్య తన్ను మహాసభ ఏప్రిల్ 8,19 తేదీలలో విజయవాడలో జరపనుంది, రాష్ట్ర ముఖ్యమంత్రి తదితర మంత్రులను అహ్వానించాలని తీర్మానించింది.

ఈ దిగువ సభ్యులతో ఆహ్వానసంఘం ఏర్పాటైంది. అధ్యక్షులుగా శ్రీ నోటు అప్పల రాజు ఉపాధ్యక్షులుగా శ్రీ తెడు పోలయ్య డా॥ వనమాడి వెంకట రామారావు, శ్రీ ఎ. ఎల్. మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా శ్రీ అరివల్లి అప్పారావు, కార్యదర్శిగా శ్రీ యర్రా దాసయ్యవర్మ, సహాయకార్యదర్శిగా శ్రీ కదిరి చినబల్లి, కోశాధికారిగా శ్రీ కంటు ముప్పు పోలయ్య మరో ఎనిమిది మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

సావనీరుప్రచురణకు శ్రీ మల్లాడి స్వామి కన్వీనరుగా శ్రీయుతులు గుర్రం సత్య నారాయణ, పి యార్. సాయన్న, పైకం పుణ్యవర్ధనప్రసాద రావు, పి. బసవయ్య, లక్ష్మీనరసింహంలను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

సమాఖ్య కార్యదర్శి శ్రీ గుర్రం సత్య నారాయణ వందన సమర్పణ చేశారు.

## సముద్రగర్భ పరిశోధన జాతీయ కేంద్రంగా ఆంధ్రా యూనివర్సిటీ

విశాఖపట్నం మార్చి 20

నూనె సహజ వాయువుల కమిషన్, భారత భూగర్భ సర్వే జి యస్. ఐల సహకారంతో యిక్కడి ఆంధ్రా యూనివర్సిటీని సముద్రగర్భ పరిశోధనకు ఒక జాతీయ కేంద్రంగా అభివృద్ధి చేయాలని భావించబడుతున్నది.

కొన్ని యూనివర్సిటీలలో పరిశోధన ప్రాజెక్టులను అందజేయడానికి గ్రాంట్ కమిషన్ కు చెందిన ముగ్గురు నిపుణుల బృందానికి జి. యస్ ఐ డైరెక్టరు జనరల్ డాక్టర్ వి. కె. యన్. వర్తనీ నాయకత్వం వహిస్తున్నారు.

శ్రీ వర్తన్ యిక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ, ఆంధ్రా యూనివర్సిటీని ఉన్న ప్రమాణాలతో పనిచేస్తున్న ప్రాంతాలవలే వృద్ధాగా అట్టిపెట్టకుండా ప్రథమ తరగతి కేంద్రంగా దానిని అభివృద్ధి చేయడం చాలా ప్రధానమైన విషయమని చెప్పారు.

ప్రతిపాదించబడిన ఈ కేంద్రంలో దేశంలోని అత్యుత్తమ స్థానం వుండగలదని అందుకు రు. 2 కోట్లు ఖర్చు అయ్యే అవకాశముందని ఆయన సూచించారు

## గుజరాత్‌లో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

లావనగర్, మార్చి 20

నలుగురు జిలా పంచాయితీ సభ్యులు, శాసనసభ్యులు సహకార బ్యాంకుల డైరెక్టర్లు కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించి నట్లు శాసనసభ్యులు. గుజరాత్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ ప్రతాప్ షా న్నా యిక్కడి ఎత్తులవారికి చెప్పారు.

"జనవరిలో రాజకీయ సభలు క్రమం ప్రారంభమయినవి" ఆయన అన్నారు

## నాంపల్లి సరాయ్

హైదరాబాదు మార్చి 20

నాంపల్లి ముస్లిం సరాయిని హోటల్ కు అద్దెకు ఇవ్వడానికి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని పురావస్తు శాఖ మంత్రి శ్రీ బల్లా సుబ్బారాయుడు శాసనసభలో చెప్పారు

శ్రీయుతులు ఎ. శ్రీరాములు (పి డి) కె రంగారెడ్డి (పి యస్) ఎన్ వెంకట్రామిరెడ్డి (పి డి) వేసిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ భవనాన్ని 1919 లో ప్రభుత్వం నిర్మించి దని, 1922 లో నిర్వహణ కోసమని అప్పటి పురావస్తు సంఘానికి అప్పగించడం జరిగిందని మంత్రి తెలిపారు.

నగర పాలకవర్గం నుంచి దానిని తప్పించి మరెవ్వరికి యివ్వబోమని తాము హామీ యివ్వకపోతే పేర్కొంటూ వేలికరికయినా కేటాయించాలనుకుంటే అలా చేసేవాళ్ళకు ప్రభుత్వానికి వుందని ఆయన అన్నారు

## మంత్రి కేశవులుకు చెనేత కార్మికుల మెమొరాండం

గూడూరు, మార్చి 21

చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను ప్రభుత్వం తీసుకోవాలని గూడూరు తాలూకా చేనేత కార్మికులు శ్రీ కాళ్ళ రమణయ్య నాయకత్వాన కొత్త గ్రామంలో మంత్రి శ్రీ కె. వి కేశవులును కలుసుకొని ఒక మెమొరాండం అందజేశారు.

ఈ విషయం పరిశీలించి తగు న్యాయం కలుగ జేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

(వి వి.)

## కడపజిల్లాలో రు. 90 లక్షల మేరకు వ్యవసాయరుణాలు

### సహకార సెంట్రల్ బ్యాంకు చే

కడప, మార్చి 19

కడపజిల్లాలో ప్రస్తుత రాబి ఉత్పత్తి కార్యక్రమం క్రింద జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు రు. 90 లక్షల మేరకు వ్యవసాయ రుణాలను అందజేసింది.

మార్చి మాసాంతానికి ఈ బ్యాంకు మరో రు. 12 లక్షలు రుణాలను అందజేయనున్నది.

గత సంవత్సరం ఇదే కాలంలో ఈ బ్యాంకు రు. 40 లక్షల రుణాలను మాత్రమే అందచేసింది బ్యాంక్ సర్వీసర్ ఇన్‌ఛార్జి శ్రీ ఎర్ బాలిరెడ్డి తెలియచేశారు.

## జమ్మలమడుగులో కుటుంబనియంత్రణ శిబిరం

కడప, మార్చి 21

జమ్మలమడుగులో ఈ నెల 14 వ కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ఆర్. డి ఒ శ్రీ పి. కృష్ణారావు ప్రారంభించారు.

మొదటి రెండురోజులలో ఈ కేంద్రంలో 35 ఆపరేషన్లు చేశారు. వారం రోజుల పాటు నిర్వహించాలని భావించిన ఈ శిబిరాన్ని మార్చి 31 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలుపుతూ, ఈ శిబిరంలో 300 ఆపరేషన్లు చేయవలసియున్నదని ఆశాభావాన్ని మెడికల్ ఆఫీసర్ శ్రీ వెంకట రెడ్డి వెలిబుచ్చారు.

ఆపరేషన్ చేయించుకున్న ప్రతి మహిళకు రు. 54 నగదుతోపాటు ఒక చీర, రవిక ఇవ్వబడుతున్నది.

## గీత కార్మికుల రక్షణకు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు

### ప్రదేశ్ గీత పనివారల సంఘ కార్యవర్గం డిమాండ్

హైదరాబాదు, మార్చి 19

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని లక్షలాది గీత కార్మికులకు వర్తింపజేస్తూ గీత వృత్తిని రక్షించు పాంకేకర పద్ధతులలో అభివృద్ధి చేయాలని ప్రదేశ్ గీత పనివారల సంఘం కోరింది

గీత వృత్తిని ఒక పరిశ్రమగా పరిగణించి గీత పనివారల అభివృద్ధికి ఒక ప్రత్యేక కార్పొరేషను స్థాపించాలని యిటీవల హైదరాబాదు గౌడ హాస్టల్స్ భవనంలో సంఘ అధ్యక్షులు శ్రీ బి ధర్మభిక్షం అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

సమావేశంలో రాష్ట్రసంఘ నాయకులు, శాసనసభ్యులు శ్రీ యన్ రాములు, శాసన మండలి సభ్యులు శ్రీ తోండ్రు సుబ్బారావు, పరిశ్రమను అతిక సంపాదకులు రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ మల్లి జగన్నాథం ప్రభృతులు ప్రసంగించారు.

గీత వృత్తిని కాంట్రాక్టు పద్ధతినుండి తప్పించి సహకార సంఘాల ద్వారా పారిశ్రామిక, బేసిక్ డ్రగ్స్ వృత్తి కేంద్రాలు, చేత గృహ పరిశ్రమల కేంద్రాలు స్థాపించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని సమావేశం విజ్ఞప్తి చేసింది

"గీసే వారికే చెట్టు" అనే విధానాన్ని ప్రభుత్వం అంగీకరించడం హర్షదాయకమని గీత కార్మికులతో ఎప్పటిన సహకార సంఘాలకే చెట్టు అప్పగించే పద్ధతిని ప్రభుత్వం ముందుకు రావాలని, సహకార సంఘాలకు బ్యాంకులు రుణ సహాయం చేయటానికి చర్యలు గైకొనాలని సమావేశం కోరింది

ప్రభుత్వం ప్రకటించిన 12 అంశాల పథకాన్ని అమలుజరపటానికి సమావేశం అంగీకారం ప్రకటిస్తూ ఈ 12 సూత్రాల అమలులో పోవియల్ యూనియన్ జెకోస్లావేకియా ప్రభుత్వాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

## గ్రామీణ వైద్య సేవా శిబిరాలు

### కడపజిల్లాలో

కడప, మార్చి 21

కడపజిల్లా కొండప్రాంతాలలో విచిత్రేశ్వర కోనూరు, ఏనుగు, రాయచోటి అక్కిరెడ్డి పల్లివంటి 101 గ్రామాలలో మార్చి 12 నుండి 16 వరకు కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన 20 మంది వైద్యులు గత డాక్టర్ బృందం గ్రామీణ వైద్య శిబిరాలను నిర్వహించింది

సాధిక పీపుల్ అసిస్టెంట్ వర్కర్స్ అసోసియేషన్ సహకారంతో ఈ శిబిరాలు నిర్వహించబడ్డాయి

ఈ సందర్భంగా 3110 మందికి వైద్య సహాయాన్ని ఈ బృందం అందించింది. 8 35 మంది పిల్లలకు పోలియో డ్రాప్స్, అంటువ్యాధుల నిరోధక వ్యాక్సిన్ అందజేశారు

గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాలలో సేవచేయటానికి పంపబడింది డాక్టరు ఈ శిబిరాలద్వారా మంచి అనుభవం గడించారని కర్నూలు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ హరినాథ్ చెప్పారు

ఈ శిబిరాల నిర్వహణలో సహకరించిన వారందరికి ఆయన అభినందనలు తెలిపారు

## చెట్టుకూలి ముగ్గురు మృతి

కొల్లాపూరి, మార్చి 20

ఇక్కడినుండి 32 కిలోమీటర్ల దూరంలో వున్న పంగ్రీ రోడ్డుపై ఇదరి కరంటికి అతి కిలోమీటరు దూరంలో విన్న నాయంతరు నడుస్తున్న బస్సుపై ఒక పెద్ద మామిడి చెట్టు కూలిపోయిన ఫలితంగా యిద్దరు మహిళలతో సహా ముగ్గురు వ్యక్తులు దాని క్రింద నలిగిపోయి మృతి చెందారు.

## విశాఖపట్నంలో నీటి కాలుష్య నివారణ చర్యలు

### శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 20

సల్ఫర్ ఫాస్ఫేట్ లోడింగ్, అన్‌లోడింగ్ వలన ఇరవై పదార్థాల వలన మేహా సిగ్నిఫికెంట్ కాలుష్యం ఏర్పడుతుందని, దీనివల్ల వృక్షజాలానికి ముప్పు వాటిల్లుతుందని, ఆ ప్రాంతంలో ఎటువంటి కాలుష్యానికి కారణాలని సర్వేలో వెల్లడైందనిమున్సిపల్ శాఖమంత్రి శ్రీ బల్లా సుబ్బారాయుడు శ్రీ పి వి రమణ ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

పరిశ్రమ జరిపిన ప్రత్యేక్ష శాఖ ఫిఫ్త్ ఇంజనీరు నీటి కాలుష్య నివారణకు కొన్ని సూచనలు చేశారని మంత్రి తెల్పారు

నీటి కాలుష్య నివారణకు ఈ సంవత్సరం జనవరి లో ఒక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బోర్డు నీటికాలుష్య నివారణకు పటిష్ట వంతమైన చర్యలు తీసుకొనగలుగుతుందని అన్నారు.

## హిందూస్తాన్ షిప్ యార్డుచే నౌకా నిర్మాణం విస్తరణ

విశాఖపట్నం మార్చి 20

నౌకా నిర్మాణ పరిశ్రమలో ప్రపంచ వ్యాపితంగా ఎప్పుడు మాంద్యాన్ని అధిగమించేందుకు గాను తన ఉత్పత్తిని విస్తరించ చేయాలని హిందూస్థాన్ షిప్ యార్డు భావిస్తున్నదని షిప్ యార్డు చైర్మన్ శ్రీ కె ఆర్. రామనాథ్ నేడిక్కడ ఎత్తులవారికి చెప్పారు

నౌకా నిర్మాణంతోపాటుగా బార్జీలు, టగ్గులు, డ్రెడ్జర్లు, చేపలుపట్టే నౌకలను నిర్మించే అవకాశాన్ని షిప్‌యార్డు పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు.

విదేశ నౌకలలో 14 నౌకలను నిర్మించడానికి షిప్ యార్డుకు అనుమతి లభించిందని, అయితే 9 మంది నౌకా యజమానులు మాత్రమే లభించారని ఆయన తెలిపారు.

మొత్తం ప్రపంచ నౌకా పరిశ్రమనే తలక్రిందులు చేసిన నూనె ధరల పెరుగుదల ప్రభావం ఈ షిప్‌యార్డుపై పడిందని ఆయన చెప్పారు.

## అలీన విధాన పథంలో అంగోలా

### అగస్టినోనెటో వెల్లడి

విశాఖ మార్చి 20

అంగోలా ప్రజా రిపబ్లిక్ అలీన విధానాన్ననుసరిస్తుందని అధ్యక్షుడు అగస్టినోనెటో ప్రకటించారు

తన గౌరవార్థం గిని విసావ్ ప్రధాని లూయిస్ కాబెరెల్ విన్న యిక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, అన్ని దేశాలతో సమాన్నపాతిపదికపై పరస్పర లాభకరమైన సహకారాన్ని ఏర్పాటు చేసుకోవాలని అంగోలా కాంక్షిస్తున్నదని శ్రీ నెటో వెల్లడించారు.

తమదేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలన్న గినియా - బిసావ్ రిపబ్లిక్ నిర్ణయాన్ని బలపరుస్తూ పూర్వపు పోర్చుగీసు వలస సుండి విముక్తి పొందిన తమకు చెందిన అన్ని సైన్యాలను తక్షణం ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కూనన్ నదిపై నిర్మించిన డామ్ ప్రాంతం అంగోలా అంతర్భాగమని అందువల్ల దక్షిణాఫ్రికా దళాలు వెనుకకి అక్కడ కాపులేదని ఆయన అన్నారు

## పెకింగ్‌లో అమెరికా లైజాన్ ఆఫీసు అధిపతిగా

### థామస్ గేట్స్

### మాజీ రక్షణమంత్రి

వాషింగ్టన్, మార్చి 19

అమెరికా రక్షణశాఖ మాజీ మంత్రి థామస్ గేట్స్‌ను పెకింగ్‌లో అమెరికా లైజాన్ ఆఫీసు కొత్త అధిపతిగా నియమించనట్లు అధ్యక్షుడు ఫోర్డు తెలియజేశారు.

అమెరికా, చైనాల మధ్య సంబంధాలను అధికంగా ప్రాధాన్యతకలదిని తాను విశ్వసిస్తున్నట్లు అధ్యక్షుడు అమరుగుణంగా నే గేట్సును పెకింగ్‌లో లైజాన్ ఆఫీసు అధిపతిగా తాను వ్యక్తిగతంగా నియమించినట్లు ఫోర్డు తెలియజేశారు.

వచ్చే ఏప్రిల్‌నాటికి 70 వ పడుపత్రం లో ప్రవేశించనున్న గేట్సు మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ప్రభుత్వంలో 1980 లో రక్షణ మంత్రిగా పనిచేశారు.

## దక్షిణాఫ్రికా దేశభక్తులపై విచారణకు నిరసనగా ప్రదర్శన

జోహన్స్‌బర్గ్, మార్చి 19

పెరిగిన కార్యకలాపాల నిషేధ చట్టం క్రింద అరెస్టు చేసిన దక్షిణాఫ్రికా దేశభక్తుల విచారణకు నిరసనగా నిన్న ఇక్కడ బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది.

విచారణ జరుగుతున్న సుప్రీం కోర్టు భవనం ముందు ప్రదర్శకులను చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన లాఠీచార్జీని ప్రదర్శకులు దిక్కరించారు ఈ సందర్భంగా తుర్వలలో యిద్దరు పోలీసులు గాయపడ్డారు. నలుగురు ప్రదర్శకులను అరెస్టు చేశారు.

ఎప్పటి గీతాలను ఆలపిస్తూ, నల్లజాతి ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా పిడికిలి బిగించి చేతులెత్తిన ప్రదర్శకులను చెదరగొట్టేందుకు పోలీసులులాఠీలను, చేటుకుక్కలను ఉపయోగించారు పోలీసులు లాఠీచార్జీలో కోపోద్రిక్తులైన ప్రదర్శకులు రాళ్లు వేశారు

ఈ సందర్భం జరుగుతున్న సమయంలో స్థానిక దినపత్రిక క్యాండ్ మేయిల్ ముందు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. పసిద్ధ ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు ప్రచురించిన కరపత్రాలు ప్రేక్షకులతో గాలిలోకి లేవాయి. ప్రేక్షకులలో ఎవరూ గాయపడలేదు.

సాయుధ పోరాటం ద్వారా జాతి విముక్తి ప్రయత్నాన్ని బలపరిచేందుకు పథకాలను ఏర్పరచేందుకు జాతీయ కాంగ్రెసు పిలుపిచ్చింది.

జాతివివక్షకాగ్నిపని కూల్చివేసి, ప్రజాతంత్రాన్ని సంపాదించుకునేందుకు జాతీయ విముక్తి పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు యీనాడు పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా అనుకూలంగా వున్నాయని మొజాంబిక్, అంగోలాలో ఏర్పాటుల అనంతరం యీ అవకాశాలు పెరిగాయి అని కరపత్రంలో పేర్కొన్నారు.

ఈ ప్రదర్శన సంభవించిన కొద్ది సేపటికి సుప్రీంకోర్టుకు సమీపంలో వున్న నల్లజాతివారి రైల్వేస్టేషనుకు వద్ద పెద్ద పేలుళ్లు జరిగాయి అక్కడ ఒక వ్యక్తికి ఒకేటుకు అవిసినాడాడు చేస్తున్న పోలీసులు ప్రదర్శకులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా యీ పేలుళ్లు జరిగాయి

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనే కరపత్రాలను ఎంచుకున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారని చెదరగొట్టబోగా యీ పేలుళ్లు జరిగాయి.

పాయింట్ బానికి మరి కొంతమంది పోలీసులు వచ్చి ప్రదర్శకులను చెదరగొట్టారు.

## మార్గరెట్, స్నోడౌన్ల తెగతెంపులు

లండన్, మార్చి 19

బ్రిటిష్ రాకుమారి మార్గరెట్, ఆమె భర్త స్నోడౌన్ విడిపోవడానికి అంగీకరించినట్లు నేడు రాజకుటుంబ ప్రకటనలో తెలియచేయబడింది.

45 సంవత్సరాల వయస్సుకల మార్గరెట్‌కు, స్నోడౌన్‌కు 16 సంవత్సరాల క్రితం వివాహం అయింది.

## మీసా క్రింద మట్కా జూదరి అరెస్టు

హైదరాబాద్, మార్చి 20

అనంతపూర్ కుచెందిన శ్రీ బోడిసాహెబ్ అనే మట్కా జూదరిని మీసా క్రింద అరెస్టు చేయడానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజాప్రయోజనాల దృష్ట్యా వెల్లడించడానికి ఇదు శాసనసభలో ముఖ్యమంత్రి తరపున మంత్రి కృష్ణమూర్తి నాయుడు నిరాకరించారు.

## చిట్ ఫండు చటం నుండి సహకార బ్యాంకుల మినహాయింపు

చిట్ ఫండు చట్టం నుండి సహకార బ్యాంకులను మినహాయించి సహకార బ్యాంకులు చిట్ ఫండ్‌లు నడపడానికి పర్మిట్లు ఇవ్వడం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం ఎరిశీలిస్తున్నదని మంత్రి కృష్ణమూర్తి నాయుడు తెలియచేశారు.

## నెల్లిపాక శివారులోని పారెస్టుభూమి పట్టాలకై విజ్ఞప్తి

మచిలీపట్నం మార్చి 16

కృష్ణాజిల్లా, బూర్గంపాడ్ తాలూకాలోని నెల్లిపాక శివారు తుమ్మలచెరువు రామవరం, దేవుపురం పురవాయి పాలెం వరకు ఉత్తర భాగంలోని సుమారు 800 ఎకరాల పారెస్టు భూమిని బాగు చేసుకొని 1953 వ సంవత్సరం నుండి దీని చుట్టు వున్న గ్రామాల హరిజన గిరిజన, బలహీనవర్గాల ప్రజలు సుమారు 400 మంది ఈ భూమిలో పాకలు వేసుకొని అలాగే భూమిని సమిష్టిగా సాగుచేసుకొని జీవిస్తున్నారు. వారు ఈ భూమినుండి తొలగాలని పారెస్టు అధికారులు ఉత్తర్వులు జారీచేయటంపై ఆ పేద ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు.

వీరు 1953 వ సంవత్సరం నుండి ఈ పారెస్టు భూమిపై పట్టాలివ్వవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. 1974 వ సంవత్సరంలో దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు మెమొరాండం ఇవ్వగా స్టేట్ అర్బన్ మంజూరు చేశారు. అయినా దీనికి కొద్దిరోజుల తర్వాత ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కమ్యూనిస్టుకార్యకర్త నల్ల కృష్ణారెడ్డి మృతి

బోధన్, మార్చి 1[illegible]

దమ్మూరు కమ్యూనిస్టు పార్టీ బ్రాంచి కమిటీ సభ్యుడు శ్రీ నల్ల కృష్ణారెడ్డి ఇటీవల గుండెపోటుతో అకస్మికంగా మరణించారు ఆయన వయస్సు 40 సంవత్సరాలు.

గత 15 సంవత్సరాలనుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ 1969 భూపోరాట ఉద్యమంలో జైలుకు వెళ్ళారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు

రద్దుపరిచారు

ఈ భూమిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేమూలపల్లి కృష్ణ పరిశీలించి ప్రభుత్వానికి ఒక మెమొరాండం యిచ్చారు

అందువల్ల ఈ పేద లెదుర్కొంటున్న దుర్భర పరిస్థితులన్నిటిని ప్రభుత్వం వాడు వెంటనే ఈ భూమిని సాగుచేసుకుంటున్న వారికి పాకలు వేసుకొని జీవిస్తున్న వారికి పట్టాలు నివ్వవలసిందిగా జిలాలా వ్యవసాయ కార్మిక సంఘ కన్వీనర్ శ్రీ కల్లూరివత్యం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయుల కృషి అవశ్యకత

## కడపజిల్లా విద్యా సదస్సులో మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగం

కడప, మార్చి 21

విద్యాస్థాయిలో తరగతి భేదాలు కలిగి వుంటున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అన్నారు.

కడపజిల్లా టీచర్స్ గిల్డు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ రి అధ్వర్యాన ఇటీవల జరిగిన విద్యా సదస్సును ప్రారంభిస్తూ శ్రీ కృష్ణారావు విద్యా బోధన విధానంలో మార్పుతెచ్చే గురుతర బాధ్యత అధ్యాపకులపై వుందన్నారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించి సమాజాభ్యున్నతికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల తరపున శ్రీ పశ్చి జయరాజాచారి ప్రధాన సమస్యలపై మంత్రికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు

అనంతరం జరిగిన చర్చా గోష్ఠికి శ్రీ పశ్చి జయరాజాచారి అధ్యక్షత వహించారు. ఎ పి టి యు సహాయ కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి, కర్నూలు జిల్లా టీచర్స్ గిల్డు అధ్యక్షుడు శ్రీ ఇ. వి. రామిరెడ్డి శ్రీ జయరామరాజు తదితరులు చర్చలో పాల్గొన్నారు.

శాసన సభ్యులు శ్రీ ఆర్. పీతాంబయ్య శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి, ఎస్. పి నాగిరెడ్డి, రాజ్యసభ సభ్యులు శ్రీ హనీఫుల్లా హుస్సేని, రహమతుల్లా, జిల్లా కలెక్టరు శ్రీ పి యల్. సంజీవరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి రామసుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు.

## రు. 15 వేల విలువగల ఎర్ర చందనం పట్టివేత

కడప, మార్చి 19

రాజంపేట డివిజన్‌లోని పాపినాయుని రేంబిలో గత ఆదివారంనాడు రు 15 వేల విలువగల ఎర్ర చందన దుంగలను ఫ్లయింగ్ స్క్వాడ్ రేంజి ఆఫీసర్ శ్రీ కె రుద్రేంద్రబాబు పట్టివేశారు.

గత 6 మాసాలలో కడప, చిత్తూరు జిల్లాలలో లక్ష రూపాయల విలువగల ఎర్రచందన దుంగలను స్వాధీన పరచుకున్నట్లు జిల్లా పారెస్టు ఆఫీసర్ శ్రీ జి. రాఘవేంద్రరావు తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఇంత పెద్ద మొత్తంలో ఎర్రచందనం దుంగలు పట్టివేయబడలేదు.

## ఉయ్యూరు కళాశాల ప్రథమ వార్షికోత్సవం

ఉయ్యూరు, మార్చి 18

ఈ నెల 12 వ తేదీ యిక్కడి శ్రీ అప్పుమిల్లి గోపాలకృష్ణయ్య సెకండరీ ఎడ్యుకేషన్ కళాశాల ప్రథమ వార్షికోత్సవం శ్రీ సంజీవదేవ్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు 4 వేల మంది హాజరయ్యారు.

సభలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కాశీ విశ్వేశ్వరరావు లిటరరీ కార్యదర్శి కుమారి వెంకటలక్ష్మి ప్రాజెక్టు బూస్టర్ శ్రీ యన్. యస్. యస్ దీరే, పారిశ్రామికవేత్త శ్రీ వెలంపూడి మారుతీరావులు ప్రసంగించారు.

సభా ప్రారంభంలో శ్రీ సంజీవదేవ్ చిత్రకళా ప్రదర్శన జరిగింది. అనంతరం శ్రీ సంజీవదేవ్ మాట్లాడారు.

తర్వాత శ్రీమతి అడుసుమల్లి విజేతలకు బహుమతులను పంచిపెట్టారు.

సభానంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. కుమారి ఎ. ఉష భరతనాట్యం. శ్రీ ఎ పున్నా చంద్రరావు మిమిక్రీ చేశారు

## అంధ్రప్రదేశ్, కర్నాటకల మధ్య తుంగభద్ర ఎగువ కాలువ నీటి సరఫరాపై త్వరలో చర్చలు

### శాసనసభలో మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు మార్చి 20

తుంగభద్ర ఎగువ కాలువ ద్వారా నీటి సరఫరాకు సంబంధించిన అంశాన్ని ఆంధ్రప్రదేశ్, కర్నాటక ముఖ్యమంత్రుల సంయుక్త సమావేశంలో త్వరలోనే చర్చించడం జరుగుతుందని మధ్యంతరాహ నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ నాగిరెడ్డికి తెలియజేశారు.

ఇటు ఆంధ్రప్రదేశ్, అటు కర్నా

# అత్యవసర పరిస్థితి పలితాల సంరక్షణకు, ఆర్థిక కార్యక్రమం అమలుకు కృషి

## గుంటూరు సభలో యువకులకు శ్రీ సంజయ్‌గాంధీ ఉద్బోధ

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, మార్చి 20

దేశంలో అశాంతిని, హింసాయుత వాతావరణాన్ని సృష్టించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నించి నందువల్లనే అత్యవసర పరిస్థితి ప్రకటించవలసి వచ్చిందని యూత్ కాంగ్రెసు నాయకులు శ్రీ సంజయ్ గాంధీ నేడిక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.



విద్యార్థులను తప్పుదోవ పట్టించడం ద్వారా, వారిని రెచ్చగొట్టడం ద్వారా ఈ శక్తులు పనిచేశాయని శ్రీ సంజయ్‌గాంధీ అన్నారు.

శ్రీ సంజయ్‌గాంధీ రాక సందర్భంగా పట్టణంలో పెద్ద ఊరేగింపు జరిగింది. అయిన్పటికీ మూసేందుకు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలనుండి ప్రజలు వచ్చారు. ఊరేగింపును దాదాపు ఐదు లక్షలమంది ప్రజలు చూశారు. ఈ సందర్భంగా రోడ్లుమీన్నీ జన జంజాటంతో క్రిక్కిరిసి పోయి వున్నాయి. బహిరంగసభకు రెండు లక్షలమంది హాజరయ్యారు.

బహిరంగసభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. వేదికపై ఇంకా కేంద్ర హోం మంత్రి శ్రీ రఘు రామయ్య, ఏ.పి.పి.సి. అధ్యక్షులు శ్రీ వీర మాచనేని వెంకటనారాయణ ప్రభృతులు వున్నారు.

శ్రీ సంజయ్‌గాంధీ తమ ప్రసంగాన్ని "మహాజనులారా నమస్కారం" అనే తెలుగు మాటలతో ప్రారంభించి తర్వాత ఇంగ్లీషులో మాట్లాడారు.

శ్రీ సంజయ్‌గాంధీ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ అరాజక, హింసాయుత పరిస్థితులు ఎలిగిన ఏర్పడిన విశాలజనక స్థితిలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడిందన్నారు. ఈ అత్యవసర పరిస్థితి ప్రకటించబడటంతో నెమ్మదిగా దేశ పరిస్థితిపూర్వపు పరిస్థితికి వచ్చింది.

అత్యవసర పరిస్థితితోపాటు ప్రభుత్వం 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ ఆర్థిక కార్యక్రమం ప్రధానంగా దేశాన్ని ముందుకు తీసుకు పోయేటటువంటి కార్యక్రమం, పేదప్రజలకు, బలహీనవర్గాలకు లాభం చేకూర్చే కార్యక్రమం.

అయితే కొందరుమంది 20 అంశాల ఆర్థిక కార్యక్రమమేందుకు 30 అంశాల లేక 40 అంశాల కార్యక్రమాన్ని తీసుకోకూడదా అని ప్రశ్నిస్తున్నారు. అయితే 20 అంశాల కార్యక్రమ ప్రధాన లక్ష్యం పేదప్రజలకు ఉపయోగపడే లాభాలను సంపాదించడం.

ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి. అత్యవసరంగా దారిద్ర్యాన్ని నిర్మూలించేందుకు యితర కార్యక్రమాలను చేపట్టాలి.

20 అంశాల కార్యక్రమం అమలులో యువజనులు ముఖ్యమైన పాత్రను నిర్వహించాలి శ్రేయస్సాధనలో యీ కార్యక్రమం అమలు జరిగే విధంగానూండాలి కార్యక్రమం అమలు జరిగితే ప్రజలకు ఆశ్చర్యమే కలిగేలా చూడాలి ప్రజలకు అందే ఫలితాలు తెలుసుకుని ప్రభుత్వానికి తెలియ చేయాలి.

అయితే దేశంలో యువకులు తప్పుదారి పట్టడంగాని లేక నిస్పృహలో వుండడంగాని జరుగుతున్నది యువకుడి అణువు కివంటిది అణువు కివి ప్రమాదకరమైనటువంటి లేదనే బాధ్యతకి ఉపయోగించబడ్డ యువకుడి కివి కూడా ఆ రీతిలో ఉపయోగించుకోవచ్చును

దేశ ప్రజల ప్రయోజనాల కొరకు యువకులు తమ శక్తిని ఉపయోగించాలి దేశాన్ని ముందుకు తీసుకుపోవడంలో వారు ముఖ్యమైన పాత్రను నిర్వర్తించాలి

అయితే యువజనులు ఏమి చేయాలనే విషయాన్ని నిర్ణయించుకోలేని స్థితిలో వున్నారు ఏ దిశలో ఎయ నించాలనే విషయం వారికి నిర్ణయించుకోలేదు పరిస్థితుల్లో వయసుండడానికి విద్ధ యిచ్చుకోవాలి.

ఈ పూర్వరంగంలో యువజనుల కొరకు యూత్ కాంగ్రెసు ఒక కార్యక్రమాన్ని రూపొందించింది

ఈ కార్యక్రమంలో అన్నిటికన్న ముఖ్యమైనది కటుంబ నియంత్రణ దేశ స్వాతంత్ర్యం అనంతరం పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో అనేక విజయాలను సాధించినప్పటికి జనాభా కూడా రెట్టింపు అవటంతో సాధించిన ఫలితాలు పేద ప్రజలకు అందకుండాపోయాయి

అందువల్ల దేశవిద్ధి ఫలితాలు ప్రజలకు అందే విధంగా చూసేందుకు జనాభా పెరుగుదలను అరికట్టాలి.

మనదేశానికి గొప్ప సంస్కృతి సంప్రదాయాలున్నాయి. అయితే అది సమయాలు కొన్ని సాంఘిక దురాచారాలు కూడా వున్నాయి. అటువంటి దురాచారాలలో ఒకటి మనకట్నం దీని నిర్మూలించటంలో యువకులు ముందుకు రావాలి. యువజనులు చేపట్టవలసిన మరో కార్యక్రమం చెట్ల పెంపకం, చెట్లను నరికివేయటంవల్ల వర్షాలు పడక పంటలు దెబ్బతినగలవు అందువల్ల వున్న చెట్లను కాపాడుకోవటమేగాక కొత్తచెట్లను యువజనులు నాటి నాటి వీలు పోనీ పెంచాలి.

అల్లాగే నిరక్షరాస్యతా సమస్యను నిర్మూలించడంలోనూ విద్యార్థులు, యువజనులు ముందుకు రావాలి సెలవుల సమయంలో విద్యార్థులు గ్రామాలకువెళ్ళి నిరక్షరాస్యతా నిర్మూలనలో పాల్గొనాలి.

### సిద్ధాంతంలేదు

కాంగ్రెసుపార్టీ సిద్ధాంతం అతివాదం కాదు మితవాదం కాదు దాని సిద్ధాంతం పేద ప్రజలకు సహాయం చేయటమే. సిద్ధాంతంవల్ల గాక పేద ప్రజలకుసహాయం చేస్తున్నందువల్ల దాదాపు కాంగ్రెసువైపు వుంటున్నారు. కాంగ్రెసుపార్టీ ప్రజలతో వున్నదిగాని సిద్ధాంతంతోగాదు అని శ్రీ సంజయ్‌గాంధీ చెప్పారు.

శ్రీ సంజయ్‌గాంధీ తమ 20 నిముషాల ప్రసంగంలో భారతదేశ చరిత్రను వివరించారు

### ఆడంబరత: నిరాడంబరత

బహిరంగసభలు, మహాసభలు, ఊరేగింపులు జరిగేటప్పుడు అలంకరణకు విపరీతంగా ఖర్చుచేయవద్దని శ్రీ సంజయ్‌గాంధీ కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశారు

అర్చీలు, గేట్లు మొదలైన వాటి అలంకరణకు ఉపయోగించే డబ్బును ఆ ప్రాంత పేద ప్రజలకు ఉపయోగించవచ్చునని చెప్పారు.

అయితే శ్రీ సంజయ్‌గాంధీ చెప్పిన విధంగా నూతనానికి గట్టణంలో జరిగిన ఏర్పాట్లతో పోల్చి చూసుకున్న ప్రజలు విస్తు పోతున్నారు. విధానంగా కనిపించ లేదనుకున్నారు

అర్థిక కార్యక్రమం అమలులో యువజన కాంగ్రెసు నాయకత్వం వహించాలని అత్యవసర పరిస్థితి విధానం "ఎక్కువ పని తక్కువ కబుర్లు" అను అనుసరించాలనీ చెబుతూ జై హింద్ అనే నినాదంతో తమ ప్రసంగాన్ని ముగించారు.

### పత్రికా గోష్ఠి

గుంటూరు మార్చి 20

నాలుగు అంశాల కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు బ్లాక్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెసు నాయకులు శ్రీ సంజయ్‌గాంధి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఈ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు పరిచడం బ్లాక్ స్థాయినుండి ప్రారంభం కావాలని చెప్పారు.

వరకట్నాన్ని నిషేధించేందుకు పూనుకోక చైతన్యం అవసరమని, అయితే యూత్ కాంగ్రెసు తన కర్తవ్యంగా కట్నాలు తీసుకునే వారికి-వ్యతిరేకంగా ఆందోళన ఉధృతం చేస్తుందన్నారు పికెటింగ్ తదితర రూపాలలో యీ ఆందోళన వుంటుందన్నారు.

ఈ సమస్యపై ప్రజలలో ఇప్పటికే గుర్తింపు ప్రారంభమైందని చెబుతూ ఐదు సంవత్సరాలలో ఈ కర్తవ్యం పూర్తి కాగలదన్నారు

మారుతి కార్లకు సంబంధించిన ప్రశ్నకు సమాధానమిస్తూ కార్ల ఉత్పత్తి ప్రారంభమైందన్నారు.

ఈ కార్ల విడుదలను ప్రస్తుతం ఢిల్లీ వరకే పరిమితం చేసినట్లు తెలియచేశారు. విడిభాగాల లభ్యం, మరమ్మత్తులకు సంబంధించిన సమస్యల దృష్ట్యా దేశమంతటా కార్లను విడుదలచేయటం జరగలేదన్నారు.

ప్రస్తుతం నెలకి 20 కార్లు, జీప్పులు ఉత్పత్తి అవుతున్నాయన్నారు.

రాజ్యసభకు పోటీ చేస్తారా అని ప్రశ్నించగా ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే యువజనులు ఎన్నిక కావాలని, యువజనులు రాజ్యసభలో ప్రవేశించే విషయాన్ని ఆలోచించ రావన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా అసలు ఎన్నికలే లేనపుడు అటువంటి సమస్య ఉత్పన్నం కాదన్నారు.

### ఆంధ్రసేన రద్దు

ఈ పత్రికాగోష్ఠి సందర్భంగానే ఆంధ్ర సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మదాల జానకిరాము తన ఆంధ్రసేనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఆంధ్రసేన పట్టుబందరు కాంగ్రెసులో చేరగలదని ప్రకటించారు.

# త్వరితంగా భూసంస్కరణల అమలు : గుంటూరు సభలో ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మార్చి 20

భూసంస్కరణలను త్వరితంగా అమలు పరచటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు

శ్రీ సంజయ్‌గాంధీ రాక సందర్భంగా ఎన్నికైన సభకు అధ్యక్షతవహించిన జలగం వెంగళరావు మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు జరపవలసిన బాధ్యత ముఖ్యంగా కాంగ్రెసు కార్యకర్తలపైన కాంగ్రెసు వాదులపైన వున్నదన్నారు.

ఇరవై దేశాల పాయంతో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయటకు ప్రధానిని దెబ్బతీయటకు కొన్ని శక్తులు కుట్రచేసిన పని ఈ సందర్భమున అత్యవసర పరిస్థితి ప్రకటించాలని శ్రీ వెంగళరావు తెలియ చేశారు.

దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళటకు అత్యవసర పరిస్థితిని విద్యోయోగ చేయాలని శ్రీ వెంగళరావు పేర్కొని ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపవలసిన బాధ్యత ముఖ్యంగా కాంగ్రెసు కార్యకర్తలపైన కాంగ్రెసు వాదులపైన వున్నదన్నారు.

ఇరవై దేశాల పాయంతో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయటకు ప్రధానిని దెబ్బతీయటకు కొన్ని శక్తులు కుట్రచేసిన పని ఈ సందర్భమున అత్యవసర పరిస్థితి ప్రకటించాలని శ్రీ వెంగళరావు తెలియ చేశారు.

దేశంలో అశాంతి నెలకొల్పేందుకు విద్యార్థులు, యువజనులు ముందుకు రావాలి సెలవుల సమయంలో విద్యార్థులు గ్రామాలకువెళ్ళి నిరక్షరాస్యతా నిర్మూలనలో పాల్గొనాలి.

### సిద్ధాంతంలేదు

కాంగ్రెసుపార్టీ సిద్ధాంతం అతివాదం కాదు మితవాదం కాదు దాని సిద్ధాంతం పేద ప్రజలకు సహాయం చేయటమే. సిద్ధాంతంవల్ల గాక పేద ప్రజలకుసహాయం చేస్తున్నందువల్ల దాదాపు కాంగ్రెసువైపు వుంటున్నారు. కాంగ్రెసుపార్టీ ప్రజలతో వున్నదిగాని సిద్ధాంతంతోగాదు అని శ్రీ సంజయ్‌గాంధి చెప్పారు.

శ్రీ వంగవీటి రంగా, శ్రీ వీర మాచనేని వెంకటనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు.

### ఆడంబరత: నిరాడంబరత

బహిరంగసభలు, మహాసభలు, ఊరేగింపులు జరిగేటప్పుడు అలంకరణకు విపరీతంగా ఖర్చుచేయవద్దని శ్రీ సంజయ్‌గాంధీ కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశారు

అర్చీలు, గేట్లు మొదలైన వాటి అలంకరణకు ఉపయోగించే డబ్బును ఆ ప్రాంత పేద ప్రజలకు ఉపయోగించవచ్చునని చెప్పారు.

అయితే శ్రీ సంజయ్‌గాంధీ చెప్పిన విధంగా నూతనానికి పట్టణంలో జరిగిన ఏర్పాట్లతో పోల్చి చూసుకున్న ప్రజలు విస్తు పోతున్నారు. విధానంగా కనిపించ లేదనుకున్నారు

అర్థిక కార్యక్రమం అమలులో యువ కాంగ్రెసు నాయకత్వం వహించాలని అత్యవసర పరిస్థితి విధానం "ఎక్కువ పని తక్కువ కబుర్లు"ను అనుసరించాలనీ చెబుతూ జై హింద్ అనే నినాదంతో తమ ప్రసంగాన్ని ముగించారు.

### పత్రికా గోష్ఠి

గుంటూరు మార్చి 20

నాలుగు అంశాల కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు బ్లాక్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెసు నాయకులు శ్రీ సంజయ్‌గాంధి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఈ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు పరిచడం బ్లాక్ స్థాయినుండి ప్రారంభం కావాలని చెప్పారు.

వరకట్నాన్ని నిషేధించేందుకు పూనుకోక చైతన్యం అవసరమని, అయితే యూత్ కాంగ్రెసు తన కర్తవ్యంగా కట్నాలు తీసుకునే వారికి-వ్యతిరేకంగా ఆందోళన ఉధృతం చేస్తుందన్నారు పికెటింగ్ తదితర రూపాలలో యీ ఆందోళన వుంటుందన్నారు.

ఈ సమస్యపై ప్రజలలో ఇప్పటికే గుర్తింపు ప్రారంభమైందని చెబుతూ ఐదు సంవత్సరాలలో ఈ కర్తవ్యం పూర్తి కాగలదన్నారు

మారుతి కార్లకు సంబంధించిన ప్రశ్నకు సమాధానమిస్తూ కార్ల ఉత్పత్తి ప్రారంభమైందన్నారు.

ఈ కార్ల విడుదలను ప్రస్తుతం ఢిల్లీ వరకే పరిమితం చేసినట్లు తెలియచేశారు. విడిభాగాల లభ్యం, మరమ్మత్తులకు సంబంధించిన సమస్యల దృష్ట్యా దేశమంతటా కార్లను విడుదలచేయటం జరగలేదన్నారు.

ప్రస్తుతం నెలకి 20 కార్లు, జీప్పులు ఉత్పత్తి అవుతున్నాయన్నారు.

రాజ్యసభకు పోటీ చేస్తారా అని ప్రశ్నించగా ప్రత్యక్ష ఎన్నికలద్వారానే యువజనులు ఎన్నిక కావాలని, యువజనులు రాజ్యసభలో ప్రవేశించే విషయాన్ని ఆలోచించ రావన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా అసలు ఎన్నికలే లేనపుడు అటువంటి సమస్య ఉత్పన్నం కాదన్నారు.

### ఆంధ్రసేన రద్దు

ఈ పత్రికాగోష్ఠి సందర్భంగానే ఆంధ్ర సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మదాల జానకిరాము తన ఆంధ్రసేనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఆంధ్రసేన పట్టుబందరు కాంగ్రెసులో చేరగలదని ప్రకటించారు.

## అయస్కాంత జల విద్యుద్యంత్రం

ప్రప్రథమంగా సోవియట్ యూనియన్‌చే రూపకల్పన

మాస్కో, మార్చి 20

సోవియట్ యూనియన్ విద్యుదుత్పాదనకు ఒక కొత్తరకం విద్యుత్ యంత్రానికి రూపకల్పన చేసింది

ఉరకమైన విద్యుత్ యంత్రాన్ని తయారుచెయ్యడం యిదే ప్రపంచం ఈ కొత్త యంత్రం అయస్కాంత జల విద్యుదుత్పాదన సిద్ధాంతంపై పనిచేస్తుంది ఈ విద్యుత్ కేంద్రాల ఉత్పాదకశక్తి రేటును 60 శాతం వరకు పెంచవచ్చునని పెర్షియా పిక్ కోప్ తెలియజేశారు.

ఈ కొత్త యంత్రంలో పాత్రలు రూపొందించేందుకై మామూలుగా లభించే జనిజ వాయువును మండించి దానిని విద్యుదయస్కాంత క్షేత్రంలోకి పంపడం ద్వారా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుతుంది.

బొగ్గును మరొక ఇంధనంగా ప్రయోగించే యంత్రం వినియోగించనుని, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది.

# లెబనాన్ కాల్పుల్లో ఏడుగురు భారతీయ కార్మికుల దుర్మరణం

బీరుట్, మార్చి 20

లెబనాన్‌లో నిన్న మితవాద పాలాంగిస్టులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు భారతీయుల ముగ్గురు పాకిస్తానీయులు దుర్మరణం పాలయ్యారు

అబాదికానే గ్రామంలో ఇద్దరు దంపతులు వారి పిల్లలను నంపివేసందుకు ప్రతీకారంగా పార్టిమా ప్రాంతంపై పాలాంగిస్టులు ప్రతీకార దాడులు చేసినట్లు "అల్ హాఫర్" పత్రిక కథనం

బాధితుల్లో 18 మందిని వారి స్నేహితులనే దంపతి కవాలను రోడ్లపై విసిరేశారని "లా పారియంటిలీ బోర్" రాసింది

పార్టిమా వద్ద మరణించిన పదిమందిలో తీయులు పాకిస్తానీయులు కోకరీప్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు పట్టణాలు కొండల నుండి తప్పించుకొని దమాస్కస్‌కు వారు తరలిపోతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

### కరామీ దమాస్కస్ రాక

దమాస్కస్, మార్చి 20

లెబనాన్ సంక్షోభంపై పరియా అధ్యక్షుడు అసాద్‌తో చర్చించేందుకు ప్రధాని రషీద్ కరామీ నేడిక్కడికి వచ్చారు.

మాజీ ప్రధాని సలామ్ పార్లమెంటు స్పీకర్ కమల్ అల్ అసాద్ ఆయనతో వెంట ఉన్నారు.

వీరు ముగ్గురూ వచ్చిన వెంటనే సిరియా విదేశాంగ మంత్రి అబ్దుల్ హలీమ్ ఖద్దామ్‌తో చర్చించారు

కరామీ ప్రభృతులు నిన్ననే ఇక్కడికి రావలసింది కానీ బీరుట్ విమానాశ్రయంలో వారు బయల్దేరేవిమానంపై రాకెట్ కాల్పుల వల్ల నిన్న ప్రయాణం విరమించుకోవలసి వచ్చింది.

### ఇద్దరి అరెస్ట్

నిన్న విమానంపై కాల్పులు జరిపారన్న అనుమానంతో ఇద్దరు పైలెట్లను అరెస్టు చేసినట్లు బీరుట్‌లో అధికార వర్గాలకథనం

### ఏలూరులో ఇనడోర్ స్టేడియం

ఏలూరు, మార్చి 20

ఏలూరులో త్వరలో ఇన్‌డోర్ స్టేడియం రు. 60 వేల వ్యయంతో ఎర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ జి. కుమారస్వామి రెడ్డి తెలియ చేశారు

జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తూ జిల్లాలో అథ్లెటిక్స్ అభివృద్ధికి జరిగిన కృషిని వివరించారు.

కార్యదర్శి శ్రీ టి.డి. ప్రసాదరావు కౌన్సిల్ కార్యకలాపాలను తెలియ చేశారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ అపేరు శ్రీ రామ తుంగుడు శ్రీ కె. రామమూర్తి, శ్రీ డి. వి. జె సోమయాజులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## క్రీడారంగం

### ట్రినిడాడ్ జట్టుచే 191/5 పరుగులు

ట్రినిడాడ్, మార్చి 20

భారత ట్రినిడాడ్ జట్ల మధ్య ఇక్కడి జరుగుతున్న వారాంతపు రోజుల క్రికెట్ పోటీలో మూడవరోజు నేడు లంచ్‌విరామ సమయానికి ట్రినిడాడ్ జట్టు ఆరుగురు వికెట్లు నష్టానికి 191 పరుగులు చేసింది.

నిన్న కాయంత్రం ఆట ముగిసే నటకు యానికి ట్రినిడాడ్ జట్టు ఆరుగురు వికెట్లకు 118 పరుగులు చేసింది.

అంతకు ముందు భారతజట్టు 8 వికెట్ల నష్టానికి 345 పరుగులుచేసి డిక్లేర్ చేసింది

### విజయ్‌అమృతరాజ్ పెమీ ఫైనల్స్‌కు చేరిక

బాల్టిమోర్, మార్చి 20

టెక్సాస్ ప్రసంత టెన్నిసు ఛాంపియన్ షిప్ పోటీలో భారత ఆటగాడు విజయ్ అమృత్ రాజ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నాడు. విజయ్ అమెరికాకు చెందిన డిక్ స్టాక్టన్‌ను 7-5, 2-6, 6-1 స్కోరుతో ఓడించాడు.

### 22 మంది ఫుట్‌బాల్ ఆటగాళ్ళ ఎంపిక

బెంగుళూరు, మార్చి 19

ఏప్రిల్ 20 నుండి బాంకాక్‌లో జరిగే ఆసియా, యూత్ ఫుట్‌బాల్ కొత్త మెంట్స్‌లో పాల్గొనేందుకు 22 మంది క్రీడాకారులను ఎంపికచేశారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ జాఫరీ వున్నారు. ఏప్రిల్ 21న భారతజట్టు ఉత్తర కొరియా జట్టుతో మొదటి మ్యాచ్ ఆడుతుంది

### సోవియట్ నూతన రాయబారి ఢాకా రాక

ఢాకా మార్చి 20

బంగ్లాదేశ్‌లో నియమించబడిన సోవియట్ నూతన రాయబారి జాలెంటిన్ పావ్‌లోవిచ్ స్టెపనోవ్ నేడిక్కడికి వచ్చారు

# అణ్వస్త్రప్రయోగ అధికారం

## అమెరికా అధ్యక్షునితోబాటు, వైమానికదళాధిపతికికూడా

న్యూయార్క్, మార్చి 19

అమెరికా అధ్యక్షుడితోబాటు, కొన్ని సందర్భాలలో అణ్వస్త్రాలను ప్రయోగించే అధికారం ఉన్నతాధికారి వైమానిక దళ అధిపతికి కూడా వుంది

పై అంశాన్ని నేడిక్కడ విలేకరుల సమావేశంలో వైస్ అడ్మిరల్ గోర్డాన్ ఇమిల్లర్, వార్తా మెంటు అంతర్జాతీయ సంబంధాల ఉపసంపాదకుడు తెలియ చేశారు.

అణ్వస్త్రాల ప్రయోగానికి సంబంధించి అత్యంత ప్రమాదకరమైన నిర్ణయం చేసే అధికారం ఒక్క అధ్యక్షుడి మాత్రమేనని యిప్పటివరకు ప్రపంచంలో సర్వులూ విశ్వసిస్తున్నారు కత్తి దేశాల దాంబర్లు అణ్వాస్త్ర దాడి జరపకుండా అడ్డుపడే పేదుకో.

అణ్వాయుధ దాడి జరిపేందుకు ఉత్తర అమెరికా వైమానిక రక్షణ దళాధిపతికి కూడా అధికారం వున్నట్లు మిలరు తెలియజేస్తున్నారు. సోవియట్ దాంబర్లు దాడి జరపవుతాయనే పాటికి 1956 లో అమెరికా సైన్యం అణ్వస్త్రాలతో కూడిన విమాన విధ్వంసక మిసైలను సంధించుకున్న నప్పటినుండి వైమానిక దళాధిపతికి యీ అధికారం యివ్వబడినట్లు కనబడుతోంది.

మారిన పరిస్థితుల దృష్ట్యా యిప్పుడు ఆ అధికారాన్ని ఉపసంహరించ వలసిందిగా రక్షణశాఖ ప్రతిపాదించనున్నట్లు మిలర్ పార్లమెంటు ఉపసంఘానికి తెలియజేశారు.

# అమెరికా స్థావరాల రద్దుకు థాయ్ ప్రభుత్వ నిర్ణయం

బాంకాక్, మార్చి 20

తమ దేశంలో అమెరికా రహస్య కార్యకలాపాలతో సహా అమెరికా సైనిక కార్యక్రమాలన్నిటినీ తక్షణం రద్దు చేయాలని థాయ్‌లాండ్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

అయితే "శేషం 270 మంది అమెరికా సహాయాధికారులను దేశంలో విరివిగిగా కొనసాగనిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది

మంత్రివర్గ సమావేశం అనంతరం విలేకరి బ్రీఫింగ్ ప్రమోద్ వర్తకుల వారితో మాట్లాడుతూ రామసేన్ వద్ద ఎలక్ట్రానిక్ గూఢచారి కేంద్రం, థాయ్‌లాండ్ నిండు కాలంలో ఉదాన్ విమానాశ్రయం, ఉత్తర థాయ్‌లాండ్‌లో లాంపూన్ వద్ద కొండ ఉన్నత పరిశీలన కేంద్రం చివర కమ్యూనికేషన్ స్థావరాలను అమెరికా మూసేసు కోవాల్సి ఉంటుందని ఆయన చెప్పినట్లు రాయిటర్ కథనం.

థాయ్‌లాండ్‌లో యింకా ఉన్న 4 వేల అమెరికా సైన్యం ఉపసంహరణ గడువు నేటితో ముగియనుంది యీ ప్రకటన చేశారని ఎ.పి వార్తా సంస్థ తెలిపింది.

బ్రీఫింగ్ ప్రకటన చేసిన ప్రభుత్వ భవనంలో అంతకుముందు థాయ్ నాయకులతో చర్చించిన అమెరికా రాయబారి విలువలకి వస్తూ ఎలేకరులతో మాట్లాడారు: "మేము కావాల్సిన అవసరం లేదనిపిస్తుండడంతో థాయ్ ప్రభుత్వం పెట్టిన గడువులోగానే వెళ్ళిపోతాం" అన్నారు.

తమ సంతోషకర పైనిక పిల్లందికి దౌత్య సౌకర్యాలు కలిగించాలని అమెరికా కోరినట్టు తెలిపారు. విరివిగిగా ఉండే 270 మందికి దౌత్య స్థాయి ఉంటుందన్నారు.

అమెరికాలో ఇక ద్విపక్ష పైనిక ఒప్పందాలుండబోవని చెప్పారు. సహాయార్థ సంస్థ పెంచాలన్న అమెరికా డిమాండ్‌ను తాము ఒప్పుకోలేదన్నారు.

రెండు దేశాల మధ్య జరగబోయే తర్వాత సంతరం మంత్రివర్గం పైనిర్ణయాలు చేసింది ఇంతో చైనాపై గ్రీన్ స్థావరాల్లో అమెరికా "సెలహాదార్లు" ఎనిపవేసేందుకు, ఉటిపాయా స్థావరం, డిగో గార్షియా దీవుల మధ్య హిందూమహాసముద్రంపైగ్రీన్ కాసేందుకు స్థావరాలను యివ్వవలసిందిగా అమెరికా కోరింది.

ఇందో చైనా యుద్ధం ఉధృతంగా సాగుతున్నప్పుడు థాయ్‌లాండ్‌లో 48 వేల మంది అమెరికా పైనికులు, 7 స్థావరాల్లో 750 అమెరికా యుద్ధ విమానాలు వుండేవి థాయ్‌లాండ్‌లోని అమెరికా ఎలక్ట్రానిక్ గూఢచారి కేంద్రాలనుండి లావోస్, ఉత్తరవియత్నాం చైనాపై గూఢచార్యాలు జరిపేవారు. ఈ స్థావరాలకి థాయ్‌లాండ్ దాడులను కూడా రావిచ్చేవారు కాదు.

### అమెరికా ప్రకటన

థాయ్‌లాండ్‌నుండి తమ ఉపసంహరణ యిప్పటికే ప్రారంభమయిందని వాషింగ్టన్‌లో విదేశాంగశాఖ ప్రకటించింది.

# క్రమశిక్షణ లేనిదే పురోగతి అసాధ్యం

## గవర్నర్ల సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 20

"ప్రజలను క్రమశిక్షణాయుతులను చేయనిదే పురోగతి అసాధ్యం" అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు

అన్ని రంగాల్లో క్రమశిక్షణ, పద్ధతిని గవర్నర్లు నెలకొల్పాలని చెప్పారు. రెండు రోజుల పాటు జరిగిన గవర్నర్ల సభ ముగింపు సందర్భంగా ఆమె ప్రసంగించారు ప్రజల్లో విరాగభావం తీసుకురావడమే ప్రతిపక్షం దేశానికి చేసిన పెద్ద నష్టమన్నారు.

"క్రమశిక్షణ అంటే అతిగా కట్టుదిట్టం చేయడం కాదు కాని మనుషులు తమ లాభమో లేక తమ ముఠా సంకుచితప్రయోజనమో కాక దేశ విస్తృత ప్రయోజనాలను దృష్టిలోగిట్టుచేయడం క్రమశిక్షణ ప్రజల్లో ఆ చైతన్యాన్ని సృష్టించకపోతే ముందుకు పోవడం సాధ్యంకదని తెలిపారు.

సంక్షేమ కార్యక్రమాల సత్ఫలితాలను రాష్ట్ర గవర్నమెంటులు అవసరమున్న గవర్నర్ల అభిప్రాయంతో అమె ఏకీభవించారు. ఈ విషయంలో తాను కొన్ని ఎలాంటి నిర్దేశాలను కాలేదన్నారు. అయితే కోర్టులున్నాయనే భయకారాలు ప్రభుత్వానికి అనేక మార్లు అడ్డు తగులుతున్నాయని చెప్పారు.

రాష్ట్రాల సమావేశాలకు ఎనిమిదిమంది కేంద్ర మంత్రులు హాజరయ్యారు. వారిలో రక్షణ మంత్రి శ్రీ బి.వి.జగజీవన్‌రామ్ అన్నారు ముఖ్యాంశాల దరలను నిర్ణీత స్థాయికంటే పడిపోనివ్వబోమన్నారు.

ఇది దేశసమైక్యతకే భంగకరం విచ్ఛిన్నకర వాదులను నిరోధించడం గవర్నర్ల కర్తవ్యం.

### అస్పృశ్యత

కొన్ని ప్రాంతాలను పంక్తులు వచ్చి నపుడు వారుపూజ చాదేందుకు హరిజనులను అనుమతించి పంక్తులు వెళ్ళిపోయిన తర్వాత శుద్ధి పూజలు జరిపి హరిజనులకు జరిగి దీను అందకుండా అడ్డుకొంటున్నారని వార్తలొచ్చాయంది. ఇలాంటి అక్రమాలను నిరోధించాలంటే ఆ కార్యక్రమాల్లో ప్రజల పాత్రను తీసుకురావాలి

గ్రామాలకు సెల్యూలర్ డాక్టర్లు నిష్ణులు, విద్యావేత్తలకు అదే ఎలిగా చెప్పుతున్నారు కాని వారక్కడ పనిచేసే పరిస్థితులను సృష్టించలేదని తెలిపారు.

### మతవాదుల ముప్పు

మతవాద మితవాద శక్తులవల్ల దేశానికంటా ప్రమాదం ముందని శ్రీమతి గాంధీ. అంతకుముందు సమావేశంలో హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా హెచ్చరించారు. ఈ రంగంలో విమా విడినడం పనికి రాదన్నారు.

ఇంకా కేంద్ర మంత్రులు శ్రీ దాసన్ శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ టి.ఎ. పాయ్, ప్రణాళిక సంఘ వ్యవహారాల విభాగం అధిపతి శ్రీ వి శివరామన్‌లు కూడా ప్రసంగించారు.

ఆహార రంగంలో విపరీతంగా జరిగిన ఉత్పత్తిసమస్యను దేశం ఎదుర్కొంటుందని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు ముఖ్యాంశాల దరలను నిర్ణీత స్థాయికంటే పడిపోనివ్వబోమన్నారు.

పరిగా వినియోగించకపోతే ద్రవ్యోల్బణానికి దారితీయక తప్పదని ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రు. 300 కోట్లకు పైగావున్న లోటువల్ల ప్రమాదం లేదన్నారు

పెట్రోలియం పరిగా వినియోగించడానికి ప్యాక్టర్లలో క్రమశిక్షణ, సామ్యం

# ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కర్తవ్యబత్యం : శ్రీ నాగలింగం విజ్ఞప్తి

గన్నవరం మార్చి 19

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1975 జనవరినుండి 24 శాతం; 1976 జనవరినుండి 43 శాతం కరువు భత్యమును ప్రభుత్వోద్యోగులకు పెంచుతూ, ఇదికూడ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయులకు వర్తింపజేయనని తెలిసినా దాటిని ఇంతవరకు చెల్లించలేదు. దాటిని వత్వరమే చెల్లించాలని ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. నాగలింగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ పెరిగిన కరువు భత్యంలో సగం నిర్బంధ పొదుపుక్రింద మినహాయించినా మిగిలిన సగాన్నైనా ఇంతవరకు చెల్లించక పోవడం వివాదాస్పదం దీనితో ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

ఇప్పటికైనా ఈ అన్యాయాన్ని నివారించి వీరికి కరువు భత్యమును పూర్తిగా చెల్లించుటకు వత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజమండ్రిలో బాలికల శెలవు శిబిరం

రాజమండ్రి మార్చి 16

మార్చి 14 వ తేదీనుండి 40 మంది బాలికలతో రాజమండ్రిలో శెలవు శిబిరం ప్రారంభమైంది. 10 రోజులపాటు జరిగే యీ శిబిరం కడియంగ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరుగుతుంది.

శిబిరంలో 80 శాతం పదవ తరగతి చదువుతున్న బాలికలు 20 శాతం పదవ తరగతి చదువుతున్న బాలికలు వున్నారు వారంతా పేద మధ్య తరగతికి చెందిన, 2 15 సంవత్సరాలమధ్య వయస్సు గల్గిన బాలికలు.

శిబిరం సర్వహక్కుల దినోత్సవ నిమిత్తం కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ ద్వారా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ మూడువేల రూపాయలు అందజేశారు.

10 రోజుల కార్యక్రమంలో జానపద నృత్యాలను దర్శించుట ఆటలు, పాటల పోటీలు మొదలగునవి నిర్వహించబడతాయని మహిళాసంఘ కార్యదర్శిని శ్రీమతి గోపరాజు సీతామహాలక్ష్మి తెలిపారు.

కామ్రేడ్ అర్నిట్ల లక్ష్మీనరసింహారెడ్డికి హైద్రాబాద్‌లో పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు



స్వగ్రామం పెంబర్తిలో అంతిమ యాత్ర — వేలాది ప్రజల కన్నీటి వీడ్కోలు

# పురాతన వస్తువుల భద్రత

శ్రీమతి జయప్రద విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 18

పురాతన అవశేషాలను, పాంప్రదాయాలను ప్రతిబింబించు పురాతన వస్తువులను భద్రపరచుటకు ఒక ఉద్యమంగా రూపొందించాలని కోస్తాజిల్లాల శాంతి అభివృద్ధి మండలి అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద అమరావతి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ నిన్న ఉద్బోధించారు.

పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం విద్యార్థుల జాతీయ సేవా పథకం విభాగానికి నిన్న శ్రీమతి జయప్రద అమరావతిలో ప్రారంభోత్సవం చేశారు.

అర్కియాలజిస్టు శ్రీ బి. కె. శర్మ స్వాగతం చెప్పారు. విద్యార్థులు అత్యంత విలువైన పురాతన వస్తు సముదాయములను సేకరించి, భద్రపరచుటలో అమిత శ్రద్ధా వహించవలసినదిగా విద్యార్థులు ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు.

పురాతన వస్తు శిల్పముల సేకరణలాటి ప్రాముఖ్యతను వివరించే ప్రచారం 1973 నుంచి విస్తృతంగా కొనసాగుతున్నదని అమె అన్నారు.

పురాతన వస్తువులను శిల్పాలను సేకరించి భద్రపరచు కార్యక్రమం నిరంతరి కార్యక్రమంగా అన్ని కళాశాలల విద్యార్థులు చేపట్టాలని శ్రీమతి జయప్రద విజ్ఞప్తి చేశారు

పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ యస్. దత్తు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం తదితరులు పురాతన కళాఖండాలు, వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు.

ప్రాజెక్టు అధికారి శ్రీ కె. హనుమంతరావు వందన సమర్పణ చేశారు. (ఎ. వి.)

# ప్రకాశం జిల్లా వాచ్‌మెన్‌ల, కుక్కర్‌ల సమావేశం

ఒంగోలు మార్చి 17

1975 మే నెలలో జారీ చేసిన 190 వ ఉత్తర్వును అందరికీ అమలు జరపాలని ప్రకాశం జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి అనుబంధంగావుండిన వాచ్‌మెన్, కుక్కర్‌లు, కమాటిలు సంఘం వారు ఈ నెల 14 వ తేదీన ఒంగోలులోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఈ సమావేశానికి శ్రీ ఎ. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు,

శ్రీ చిడితోటి చిన్న సుబ్బాయుడు, శ్రీ పాలేటి ఓబయ్య శ్రీ కె. వెంకటరమణ, శ్రీ బి. కె. రావు, శ్రీమతి ఆర్. ప్రభావతమ్మ, శ్రీ దాసరి కోటిలింగాలు సమావేశంలో ప్రసంగించారు.

కుక్కర్లకి ఈరోజు వరకు 190వ ఉత్తర్వులు అమలు జరుపక పోవటంవల్ల ఇంక్రిమెంట్సు ఇవ్వటంలేదని, అలాగే అనేక హాస్టళ్ళలో వాచ్‌మెన్ పోస్టింగ్ ఉన్నప్పటికిని ఈరోజు వరకు కూడా వాచ్‌మెన్‌ను అపాయింట్ చేయకపోవటం వల్ల రాత్రి, పగలు డ్యూటీలను కుక్కర్లే చేస్తున్నందువల్ల దీనిపై అధికార్లకు దరఖాస్తు లివ్వాలని సమావేశంలో తీర్మానించారు

శ్రీమతి ఆర్. ప్రభావతమ్మ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రంచే సమగ్ర పథకం

కాకినాడ మార్చి 21

గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఉభయగోదావరిజిల్లాల లోనూ ఇంటిగ్రేటెడ్ ట్రయిబల్ డెవలప్‌మెంటు ఏజన్సీలను ఏర్పాటు చేసిందని తూర్పుగోదావరిజిల్లా కలక్టర్ శ్రీయు వి. రామచంద్రరావు ఇటీవల ఇక్కడి ఎత్తిపిల్ల వారికి చెప్పారు.

తూర్పుగోదావరిజిల్లా కి 10 లక్షలు, పశ్చిమగోదావరిజిల్లాకి 5 లక్షలు మంజూరు చేసిందని. యీనెల 9 వ తేదీన యీజిల్లా డెవలప్‌మెంటు ఏజన్సీకి తాను చైర్మన్‌గా రిజిష్టరు చేయబడిందని అయిన చెప్పారు.

ఈ ఏజన్సీకి ఒక ప్రాజెక్టు ఆఫీసరు నియమించబడాలు. జిల్లా గిరిజనాభివృద్ధి శాఖాధికారి ఆఫీసరుగా ప్రాజెక్టు ఆఫీసరుగా వుంటారు.

సీలేరు వద్ద పాములేరుకి వరదలు వచ్చినప్పుడు సుమారు 4 నెలలపాటు 9 గిరిజన గ్రామాలు బైట ప్రపంచంతో సంబంధం లేకుండావుంటున్నవి. ఆ గ్రామాలలో లింకు ఏర్పరచడానికి పాములేరు వాగుపై వంతెన నిర్మించడానికి ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి త్వరలో పూర్తి చేయవలసిన అవసరం వుందన్నారు.

దీనికి అయ్యే ఖర్చు కోటి 23 లక్షలని ఇప్పుడు 8 లక్షలకు పెరిగింది జిల్లాపరిషత్ నిధులతో 2 లక్షలు యివ్వడానికి సిద్ధంగా వుంది

# రేపల్లె రోటరీ క్లబ్ ఆధ్వర్యాన నేత్ర చికిత్సా కేంద్రం

రేపల్లె మార్చి 21

గుంటూరుజిల్లా రేపల్లెలో రోటరీ క్లబ్ ఆధ్వర్యాన మార్చి 1 నుండి 13 వరకూ ఎత్తుత్వ ఆస్పత్రి ఆవరణలో నేత్రచికిత్సా కేంద్రం నిర్వహించబడింది.

క్యాంపుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఉన్నవ చెంచయ్య ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ దయాకర్ నాయకత్వాన గల బృందం. మొత్తం 4 వేల మందికి కంటి పరీక్షలు 400 మందికి అవరేషను చేశారు

రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ బొలిశెట్టి రామచంద్రరావు, కార్యదర్శి శ్రీ నల్లూరి పూర్ణచంద్రరావు కేంద్రానికి నాయకత్వం వహించారు అవసరమైన ఆర్థిక సహాయాన్ని హెచ్చుగా రేపల్లె మాజీ సమితి అధ్యక్షులు శ్రీ మైనేని రాజగోపాలరావు సమకూరు చేశారు. (ఎ. వి)

# జిల్లా దళాల నిర్మాణం

రాష్ట్ర ప్రజానాట్యమండలి కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, మార్చి 21 టిస్తూ తీర్మానించింది

మే దినోత్సవం నాటికి కొన్ని జిల్లాలలో జిల్లా ప్రజానాట్యమండలి దళాలను ఏర్పాటు చేయాలని ఇటీవల యిక్కడ జరిగిన రాష్ట్ర ప్రజానాట్యమండలి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ కోగంటి గోపాల కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాపితంగా జరిగిన కార్యక్రమాలను కార్యవర్గం సమీక్షించింది. ఇప్పటివరకు పూర్తి చేసిన నిర్మాణం మాత్రం యీ "పీరియడ్"కు వర్తిస్తుందనీ, కాన ఆయా ప్రాంతాలలో చేర్చబడియున్న నిర్మాణం వెనువెంట ఈ నెలాఖరు లోపల హైద్రాబాద్ ఆఫీసునకు పంపింపవలయుననీ, అలా పంపని నిర్మాణం యీ "పీరియడ్"కు వర్తింపదని ప్రకటించారు. రాష్ట్రమంతటినుండి కళాకారులను సమీకరించి మరో శిక్షణా శిబిరం వేసవిలో జరుపుట, ప్రత్యేకించి జానపద కళారూపాల ప్రాముఖ్యత గురించి శ్రీ కె. ప్రభావరెడ్డి వివరించారు.

అన్ని ప్రాంతాలలోని ప్రజానాట్య మండలి శాఖలు వివిధ కళారూపాలు ప్రదర్శనలు యిచ్చుట ద్వారా పేదల పుర్నవాసాన్ని జయప్రదం చేయాలని స్థానిక శాఖలన్నిటికి పిలుపు యిచ్చింది.

కార్యదర్శి శ్రీ సి. మోహన్‌దాసు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్మాణం గురించి, ప్రదర్శనల గురించి వివరించారు.

# మున్సిపల్, పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభ

మే 14, 15, 16 తేదీలలో

గుంటూరు మార్చి 18

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభను మే నెల 14, 15, 16 తేదీలలో జరపాలని ఫెడరేషన్ కార్యవర్గ విస్తృత సమావేశం నిర్ణయించింది.

ఈ నెల 13, 14 తేదీలలో గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి శ్రీ ఎ. చిన్నముని అధ్యక్షత వహించారు.

మున్సిపల్ ఉద్యోగులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా పరిగణించడంపై హైదరాబాదు శాసనసభవద్ద నిర్వహించిన ప్రదర్శన, మంత్రులతో జరిపిన చర్చలను ప్రభుత్వ వైఖరిని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు వివరించారు

ఆర్థిక మంత్రితోనూ ఆర్థికశాఖ కార్యదర్శితోను జరిపిన చర్చల వివరాలను శాసన సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ సమావేశంలో వివరించి, మున్సిపల్ కార్మికుల కోర్కెలను పరిష్కరించేందుకు ప్రయత్నింపగలమని హామీఇచ్చారు

ఫెడరేషన్ నిర్మాణాన్ని ఎటిష్టవంతం చేయవలసిందిగా శాసనమండలి సభ్యులు శ్రీ కనకదుర్గి నాయుడు ఉద్బోధించారు.

22 మున్సిపాల్టీలనుండి ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. 28 మంది వర్కర్లు లో పాల్గొన్నారు.

గత మాసంలో జారీచేయబడిన జి ఎం. ఏ పర్యుక్యులరును వెంటనే ఉపసంహరించాలని, లేని యెడల ఈ నెల 30 న ఒక రోజు మరో రు, 718 లు వాగ్దానాలు వచ్చాయి.

# గూడవల్లి హైస్కూల్ నూతన పాలకవర్గం

రేపల్లె, మార్చి 21

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా గూడవల్లి హైస్కూలు పాలకవర్గానికి డాక్టరు కొడాలి వాసావావు అధ్యక్షులుగా, గోగినేని లక్ష్మీనరసయ్య ఉపాధ్యక్షులుగా, గోగినేని నాగేశ్వరరావు కార్యదర్శిగా, పొన్నవల్లి శ్రీరామమూర్తి సహాయ కార్యదర్శిగా, కన్నెగంటి గోపాలరావు కోశాధికారిగా యెన్నికయ్యారు. ఈ నెల 13 న జరిగిన జనరల్ బాడీ సమావేశానికి శ్రీ పొన్నవల్లి శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

# హైదరాబాద్‌లో ధర్మార్థ చికిత్సాలయం

హైదరాబాద్, మార్చి 21

పేద ప్రజల సహాయార్థం ఇక్కడి సిద్దంబరు బజారు వద్దనే ఎంతగానో విశిష్టంగా ఎత్తంగే బిల్డింగ్స్‌లో డాక్టరు శ్రీమతి వ్యాజాక్షమ్మ అధ్యక్షత నిర్వహించబడే ధర్మార్థ చికిత్సాలయానికి ఈ నెల 31 న డాక్టరు జానకి రాష్ట్రవాది ప్రారంభోత్సవం చేస్తారు

ఈచికిత్సాలయంలో పైద్యసదుపాయాలు చికిత్స, ఉచితం.

ఖరీదుపుస్తకమిరహాయింపబడిన బలియం! హెచ్చుతగ్గుటి టిక్కెట్టు 1 రూపాయి మాత్రమే!

EDUCATIONAL

Medical Direct Admission Merit/Donation basis Particulars

NALANDA PUBLIC COLLEGE, New Delhi-8.

కనపడుటలేదు

పేరు : కొర్రపాటి హనుమంతరావు (తండ్రి వెంకయ్య)

వయస్సు : 14 సం. ఎడవు రంగు ఎత్తు 5 అడుగులు. కోలముఖము కుడిచెవివద్ద పిలిపిరిలున్నది 16.3.76 సా॥ 6 గంటలకు తప్పిపోయినాడు. ఈ కుర్రవాని ఆచూకీ తెలిసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును.

అడ్రసు : కొర్రపాటి వెంకయ్య C/o శ్రీ విజయభాస్కర్ చేదుడు, ఏటుకూరు రోడ్డు, గుంటూరు

ఫోన్ నెం 21132.

Soviet CHILDREN'S BOOKS

| S. No. | Author | Title | Rate Rs Ps |
|---|---|---|---|
| 1. | .... | Ukrainian Folk Tales | 3-50 |
| 2. | .... | The Fire-Bird | 3-75 |
| 3. | N. Dubov | A Boy by the Sea | 2-20 |
| 4 | Alexander Raskin | When Daddy was a little Boy | 1-20 |
| 5 | Victor Bunidin | Cars Going Everywhere | 1-00 |
| 6 | Sergei Voronin | Nine White Swans | 0 60 |
| 7. | Valentin Katayev | Rainbow-Flower | 1-00 |
| 8 | N. Gernet | Clever Masha | 0-70 |
| 9 | .... | Dancing Perch | 0-80 |
| 10 | Sh. Beyshenaliev | The Horned Lamb | 0-80 |
| 11. | A. Kononov | New Year's in Sokolniki | 0-25 |
| 12 | Y. Averenkov | Whose is the Sun | 0-75 |
| 13. | Valery Susiov | Who's the strongest | 0-80 |
| 14 | A.I. Ulyanova | Lenin's Boyhood and Adolescence | 0-40 |
| 15 | ... | Good for Ginger | 0-65 |
| 16 | .... | Misha Bear | 0-40 |
| 17. | .... | Piggy | 0-40 |

(Postage Extra)

AVAILABLE WITH ALL LEADING BOOK-SELLERS

: For further particulars

VISALAANDHRA PUBLISHING HOUSE
Machavaram :: VIJAYAWADA-520004

VISALAANDHRA BOOK HOUSE
HYDERABAD - ANANTAPUR - VISAKHAPATNAM


# రేడియో

మంగళవారం మార్చి 23.
శక 1898 చైత్ర 3

## హైదరాబాద్ (ఎ)

405 మీ. 740 కి. హె.

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని, సంప్రదాయ కీర్తనలు, కృష్ణశాస్త్రి కృతులు; 6.55 కొత్తపాట 7.15 లైట్ మ్యూజిక్; 7.30 చిత్రీమ - చీకటి వెలుగులు సిన్నాటి కలలు 8.25 జిల్లా సమాచార లేక; 12.05 ఎ ఎమ్ మాణిక్యశర్మ గానం; 12.20 హిందీ పాట 1.00 చిత్ర సీమ - రాధమ్మ పెళ్ళి. ఇల్లరికం పెళ్ళి కూతురు, జీవిత రంగం; 2.30 ఈ పాట నెమ్మదిందాం; 5.45 సంగీత సుధ శ్రీరంగం గోపాలరత్నం - వయలిన్ 7.40 ఈనాటి క్రీడాపయం; 8.00 పుస్తకమ తల్లికి పూలే నొప్పులు నాటిక; 9.30 జాతీయ కార్యక్రమం. ప్రసంగాలు; 9.45 రాగం తానం, పల్లవి. విజయవాడ సుందరి; 10.30 వాణీపవణాలాపన, ప్రసారసమాప్తి

## విజయవాడ

657 మీ. 840 కి. హె.

6.00 వందేమాతరం ఉషోదయం. ప్రసారం విశేషాలు 6.10 భక్తిరంజని. దేశభక్తి గీతం. రామదాసు కీర్తనలు హనుమాన్ చాలీసా; 7.15 చైతన్యరథం; 7.30 లయ వ్యాసం. 7.40 చిత్రతరంగిణి; 8.20 తేలా సమాచార లేక; 11.45 చిత్రతరంగిణి; 12.05 భక్తులవారు వల్యనారాయణ నయోలిన్; 1.00 చిత్రతరంగిణి 2.10 చిత్రతరంగిణి; 3.30 సంగీత శిక్షణ. (దేశభక్తి గీతం) 3.45 హిందీ పాఠం. 7.4 హైద్రాబాదు వలె 8.00 నాటిక 8.20 పాట్నా పాగాడు 9.0 నాటి లైటు; 9.30 జాతీయ కార్యక్రమం. ప్రసంగాలు 9.45 రాగం తానం పల్లవి. బుర్రి లక్ష్మీనరసయ్య. గానం శ్రీ రామమోహనరావు వయోలిన్ తంబలవాడి కృష్ణమూర్తి. మృదంగం; 10.30 ఎసారి సమాప్తి

## విశాఖపట్టణం

ప్రసారము

6.00 వందేమాతరం ఉషోదయం; 6.05 భక్తిరంజని. సౌందర్యలహరులనేను భజన, పుష్పాంజలి భక్తి గీతాలు ఇంగ్లీషు మధురాలు వాగానం; 7.30 సుబ్బిడి సంగీత. కె వి గోపాలకృష్ణ. గానం; 7.4 అరాధన హిందీ భక్తి గీతాలు;

# రాజమండ్రి వార్తలు

## రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సమావేశం

రాజమండ్రి రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నేడు ఇక్కడి రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో జరిగింది.

సీనియర్ డివిజనల్ కామర్సియల్ మేనేజరు శ్రీ డి జగన్నాథ్, డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ కె. భాస్కరి ప్రభృతులు హాజరైనారు.

ఈ సమావేశంలో ప్రస్తుతం యిక్కడి గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి కేటాయించిన స్లీపర్ 28 నుండి 02 కి పెంచుతూ నిర్ణయం జరిగింది ఈ పెంపకం వెంటనే అమలులోకి వచ్చింది

ప్రస్తుతం రాజమండ్రి స్టేషనులో గోదావరి ఎక్స్‌ప్రెస్ ఆగే కాలపరిమితి అయిదు నిమిషాలను 10 నిమిషాలకు పెంచాలని నిర్ణయించారు ఈ నిర్ణయం మేనెల 1 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది

## శ్రీ సుబ్బారావుకు సన్మానం

సుప్రసిద్ధ మలయోధులు శ్రీ యస్. సుబ్బారావుకి మొన్న ఇక్కడి మునిసిపాలిటీలో శ్రీ అద్దూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో పి. నటులు శ్రీ రీయాజు సన్మానం చేశారు. మల్లయుద్ధ కళకి శ్రీ సుబ్బారావు చేసిన సేవలను ప్రస్తావించారు

అదేరోజు గౌరవ వ్యాయామ విద్యాలయలో సినీనటుడు శ్రీ రాజబాబుకి శ్రీ ఎస్. సుబ్బారావు గౌరవ పురస్సరంగా సన్మానం జరిగింది

## భార్యను హత్యచేసినభర్త అరెస్టు

ఇటీవల కంబాల చెర్వువద్ద ఒకఇంట్లో తనభార్య కమలను హత్య చేసి పారిపోయిన ఆనందరావును 2 వ టౌను పోలీసువారు అరెస్టు చేసినట్లు తెలిసింది (ఎ. వి.)

## కోస్టల్ పేపర్ మిల్లు ఫ్లై విడుదల

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం కొనసాగుచున్న కోస్టల్ పేపర్ లిమిటెడ్‌వారు ప్రజల కొనుగోలు నిమిత్తం ఈ క్విటీ షేర్లను ప్రవేశపెట్టి రిడీమబుల్ షేర్లనువిడుదల చేయనున్నట్లు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. వి. రావు నేడు పత్రికల వారికి చెప్పారు.

ఈ క్విటీ షేరు షేరు ఒకటికి రు 10లు వొప్పున 14 లక్షల 70 వేలు, షేరుకి 100 రూపాయల వొప్పున 8 లక్షల రూపాయలు సమకూరగల్గేలను వారీచేస్తారని శ్రీ రావు చెప్పారు.

అందరూ సాంకేతిక నిపుణులు కావటం వల్ల ఫ్యాక్టరీ నిర్మాణంలో సుమారు 50 లక్షల వ్యయం తగ్గుతుందని, యంత్రాలకి సంబంధించి అనేక భాగాలు స్థానిక వస్తువులతో తయారు చేయిస్తున్నామని ఆంధ్రప్రదేశ్‌లో ఇదివరకటివిని పేపరుమిల్లు అని, ఈ సంవత్సరం జూలై నెలాఖరుకిగాని ఆగస్టు నెలలోగాని వుత్పత్తి ప్రారంభించబడుతుందని చెప్పారు. రోజుకి 10 టన్నులతో వుత్పత్తిప్రారంభించి అదేయంత్రంపై 15 టన్నులదాకా పెంచవచ్చు మరోయంత్ర నిర్మాణానికి తగిన వసతి వుందని అప్పుడు రోజుకి 30 టన్నులు. వుత్పత్తి కాగలదని చెప్పారు.

పెద్ద అత్యుత్సవం ఏప్రిల్ 5 వ తేదీన ప్రారంభించి 21 వ తేదీదాకా జరుగుతుంది.

200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి వ్యవసాయ సంబంధమైన వృథా సామగ్రిని ఇందులో వినియోగిస్తారు. ఎత్తుకి 90 రూపాయలు రేటుతో ఇస్తుంది.

ప్యాకరి కెమికల్ ఇంజనీరు శ్రీ డి సుబ్బారావు సాంకేతిక విషయాలను వివరించారు

# శ్రీ రామకృష్ణకు ప్రాణిమిత్ర అవార్డు

గుంటూరు, మార్చి 18

జీవరక్షణ సంఘ కార్యదర్శి శ్రీ పీ రామకృష్ణకు రాష్ట్రపతి ప్రాణిమిత్ర అవార్డు లభించింది

విశాఖపట్నం జిల్లా రోలుగుంట గ్రామంలో 1946 లో జన్మించిన శ్రీ రామకృష్ణ వారణాసిలో 3 సంవత్సరాల విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి మరం పేపరుతో జంతువులను బలియిచ్చే పద్ధతికి వ్యతిరేకంగా పని చేయటం ప్రారంభించారు.

1962 లో గుంటూరు జీవరక్షణ సంఘంలో చేరి 1965 లో దాని సహాయ కార్యదర్శిగానూ, 1966 లో కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో పర్యటించి జంతువులకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. పశు సంక్షేమ బోర్డులో గౌరవ పశు సంక్షేమ శాఖ అధికారిగా పనిచేస్తున్నారు

ఆయన జీవితాంతం అనే పత్రికకు సంపాదకులుగా పనిచేస్తున్నారు.

# బిడ్డి బ్రేకర్లు

## రైలు-కమ్-రోడ్డు బ్రిడ్జిపై స్పీడు బ్రేకర్ల అవశ్యకత

గోదావరి రైలు - కమ్ - రోడ్డు వంతెనపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణం వల్ల పాదచారులకు, పైకిళ్ళపై వెళ్ళేవారికి ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. వేసవిలో పాయింట్రం బ్రిడ్జిమీదకు అనేకమంది రాకపోకకి వస్తారు

అందువల్ల యీ బ్రిడ్జి రోడ్డు విభాగంలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు, ఇటీవల బోలుగేటు పన్ను వసూళ్ళ ప్రారంభం తరువాత బ్రిడ్జి రెండు మొదలలో స్పీడు బ్రేకర్లు నిర్మించినా; బ్రిడ్జి పొడవునా స్పీడు బ్రేకర్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)